Reg. No. 1118. 315827 ౨౧౧౨ త్రిక్ కెండ: అణాలు

ఆంధ్రపత్రిక

Founder : K. NAGESWARA RAO

Vol. 30. Andhra Patrika Madras, Tuesday, 31-8-43 No. 128

బెంగాలుకు సహాయము: సర్ జ్వాలాప్రసాదు విజ్ఞప్తి

కలకత్తా, ఆగస్టు 30:—

బెంగాలులో ఆహారపరిస్థితులను తెలిసికొనుటకు 5 రోజుల క్రిందట కలకత్తాలో నున్న ఇండియా ప్రభుత్వ ఆహారశాఖ సభ్యుడు సర్ జే. పి. శ్రీవాస్తవగారు నేడు ఢిల్లీకి బయలుదేరి వెళ్లుటకు పూర్వము అసోసియేటెడ్ ప్రెస్ ప్రతినిధితో ఈ క్రిందివిధముగా చెప్పిరి:-

బెంగాలుపరిస్థితులు నాకు అపరిమితమైన సంతాపము కలుగజేయుచున్నవి. బెంగాలుకు సహాయ మత్యవసరమనియు, ఆలస్యమెంతమాత్రమును పనికిరాదనియు నాకు రూఢియైనది. కలకత్తాలో చాలామంది ప్రముఖులను, రాజకీయ వాణిజ్యసంస్థల ప్రతినిధులను నేను కలిసికొని మాట్లాడితిని. కలకత్తాయందలి రాజమార్గములకును, సందుగొందులకును వెళ్లి హృదయవిదారకమగు దృశ్యములను స్వయముగా చూచితిని. ప్రభుత్వమువారును, ధర్మసంస్థలును నిర్వహించుచున్న సహాయకేంద్రములను, చవక భోజనశాలలను నేను తనిఖీచేసితిని. అన్నములేక అలమటించుచున్న తమ సోదరుల సహాయార్థము అనధికారులు చేయుచున్న పని అత్యంత ప్రశంసనీయము. ఇందుకు సహాయము చేయుచున్నవారి కందరికిని యిందు పలకముగా బహిరంగముగా కృతజ్ఞత తెలుపగోరుచున్నాను.

ఆహారపదార్థముల సరఫరాకు యేర్పాట్లు

సకాలములో తగినంత సప్లయి లేకపోవుటవలన ఈ ధర్మసంస్థలపనికి ఆటంకము కలుగకుండుటకుగాను యితర రాష్ట్రములనుండి సులభముగా సమృద్ధిగా ఆహారపదార్థములను సరఫరాచేయుటకు యేదో యేర్పాటుచేయ ఆశించుచున్నాను. కొన్ని జిల్లాలలో స్థితిగతులు చాలా దుర్భరముగా నుండుటచే ఆయాప్రదేశములలో ఉచితముగా సహాయముచేయు సమస్యనుగూడ నేను శ్రద్ధగా ఆలోచించుచున్నాను.

ఆహారసమస్యను పరిష్కరించుటకు తమ యావచ్ఛక్తులను వినియోగించు తత్యవసరమని నేను బెంగాలు మంత్రివర్గమువారికి నచ్చజెప్పితిని. ప్రస్తుతయేర్పాట్లను త్వరలో పూర్తిగా మార్చెదరనియు, బలపరిచెదరనియు, అభివృద్ధిచేసెదరనియు ఆశించుచున్నాను.

ఇండియా ప్రభుత్వబాధ్యత

మొదటనుండియు ఇండియా ప్రభుత్వము వారికి గల బాధ్యతను నేను సంపూర్ణముగా గ్రహించుచున్నాను. బెంగాలుకు వెంటవెంటనే సప్లయిలు పంపుటకు సాధ్యశక్తుల ప్రయత్నించెదను. వెంటనే నేను పంజాబువెళ్లి నాపలుకుబడి నుపయోగించి బెంగాలుకు యెక్కువ ఆహారధాన్యములను సమకూర్చ ప్రయత్నించెదను. ఆహారధాన్యములు మిగులుగానున్న రాష్ట్రములును, ఆరాష్ట్రీయ ప్రభుత్వములును ఈ కష్టములో బెంగాలుకు సహాయంచేయవలెనని కోరుచున్నాను. ప్రస్తుతసమయమున యింతకంటె యెక్కువ శ్రద్ధతో మైనవాగ్దానము చేయజాలనందుకు చింతించుచున్నాను. ఐనను ఢిల్లీకి మరలివెళ్లగానే సాధ్యమైన సహాయమంతయు నిరాటంకముగా చేసెదనని ప్రజలకు స్పష్టముగా తెలుపవలెను. కలకత్తాలో వ్యక్తులు, వివిధసంస్థలు గావించిన అమూల్యములగు సూచనలన్నిటిని నేను జాగ్రత్తగా విచారించెదను.

బెంగాలుప్రజ లందరు ఏరాజకీయపక్షమునకు జెందినవారైనను సరే, ఈ సమయమున తమ విభేదములన్నియు మరచి తిండిలేక మాడుచున్న ప్రజలకు సహాయముచేయు పవిత్రకార్యమునందు చేతులు కలపవలెనని కోరుచున్నాను. అందరికిని కావలసిన ఈ పనిలో వివాదము లన్నిటిని కట్టిపెట్టవలసియున్నది. ప్రతివాడు తోడ్పడినగాని ఈగొప్ప సమస్యను పరిష్కరింప సాధ్యము కాదు. గతించినదానివిషయమై ఒకరిపై నొకరు నిందలు మోపుకొనుట మానవలెను. ఒకపని జరిగిపోయినతరువాత తెలివిగా ప్రవర్తించుట సులభము. గత నవంబరులో నేను కలకత్తా వచ్చినప్పుడు బెంగాలులో ఆహారపరిస్థితులు అధ్వాన్నమగునను భయము కలదా యను విషయమై దాదాపు అన్ని పక్షములవారితోను ఆలోచించితిని. అప్పుడెవ్వరికిని అట్టి భయమున్నట్లు కనబడలేదు. ఆహారపదార్థముల కొరత యుండరుగదా యను సంతృప్తితో నేను వెళ్లిపోతిని. అందరము పొరబడితిమి. ఇప్పుడు మన మందరము యేకమై మనము చేయగల దంతయు చేయవలసియున్నది.

కలకత్తా క్షుద్బాధితులు

కలకత్తా, ఆగస్టు 30:—

నిన్నను ప్రచురణశాఖ డైరెక్టరు యీలాగు ఒక ప్రకటన చేశాడు.—

ఈవారే కాంబెలు ఆసుపత్రిలో 32 మందినీ బెహాలా ఆసుపత్రిలో 71 మందిని చేర్చారు. కాంబెలు ఆసుపత్రిలో వున్నవారిలో 11 మందిన్నీ బెహాలా ఆసుపత్రిలో వున్నవారిలో 12 మందిన్నీ యీవారే చనిపోయారు. కాంబెలు ఆసుపత్రినుంచి 19 మందినీ బెహాలా ఆసుపత్రినుంచి యిద్దరినీ యీవారే యిళ్లకు పంపేశారు.

బిడ్డలతోతల్లి ఆత్మహత్య

దుర్భరదారిద్ర్యంవల్ల మతిచలించెను

ఇద్దరు పిల్లలు మాత్రం సజీవులు

(స్వకీయ విలేఖరి)

మదనపల్లి, ఆగస్టు 29:—

ఒకతల్లి, తన ఇరువురు బిడ్డలనూ బావిలో వేసి తాను కూడా ఆత్మహత్య చేసికొనెనని తుమ్మనగట్ట గ్రామంనుంచి ఒక విషాదకరమైనవార్త వచ్చింది. దుర్భరదారిద్ర్యం చేతనూ, తిండికి సంపాదించుకునే శక్తిలేకపోవడముచేతనూ, మనస్థయిర్యం లేకపోవుట చేతనూ ఆమె ఈ పనిచేసినదని తెలియుచున్నట్లు ఈ విషయమున దర్యాప్తుచేసిన పోలీసుఅధికారులు చెప్పిరి.

మదనపల్లికి సమీపమున ఉండు తుమ్మనగట్ట గ్రామములో రిటైర్డు రైల్వేగ్యాంగ్ మేస్త్రీ భార్య, వెంకటమ్మ తన ముగ్గురు బిడ్డలతో కాపురంచేస్తూ ఉండేది. తనభర్త రిటైర్డుకావడం, వచ్చిన ప్రావిడెంటు ఫండు మొత్తము అంతయు అప్పులు తీర్చుటకు సరిపోయినది. భర్తకు సంపాదించుటకు శక్తిలేకపోవుటచేతను, పై జెప్పిన కారణములవల్లను, మతిభ్రమణముచేతను వెంకటమ్మ ఈ పనిచేసినది. తన ముప్పుగు బిడ్డలనూ బావిలో వేయుటకు ప్రయత్నించినప్పుడు 8 ఏండ్ల పెద్దబిడ్డ తప్పించుకొనిపోయి గట్టిగ అఱచినది. కొంతమందివచ్చి వారిని బావిలో నుంచి బైటకు తీయులోపుగ లిల్లీ ఒకబిడ్డ చనిపోయిరి. ఇంకొక బిడ్డమాత్రం బ్రతికింది.

గాంధీజీని వెంటనే వదలవలెను

లండను సభలో ఉపన్యాసాలు

లండను, ఆగస్టు 30:—

లండనులోని భారత కాంగ్రెసు సంఘం వారు నిన్నను బహిరంగసభను జరిపారు. తత్ఫలమే గాంధిమహాత్ముని వదలవలెను. ఇండియాలో 'స్వతంత్ర జాతీయ ప్రభుత్వమును యేర్పరచవలెను' అని సభలో గాంధీజీ స్నేహితుడు లార్డు సాహసుమను, ప్రొఫెసరు కాట్లిను, వీరా బ్రిటయిను, అమియా బోసుగార్లు మొదలైనవారు బ్రిటను ప్రభుత్వంవారిని కోరుతూ ఉపన్యాసములను చేశారు. స్వతంత్రదేశంగా వుండడానికి ఇండియాకు అప్రతిహతమైన హక్కున్నదని సాహసుమనుగా రన్నారు. (స్వ.వి.)

రష్యాతో బ్రిటను, అమెరికా సంప్రతింపులు

ఈడెన్, మెయిస్కీ సమావేశం

లండన్ టైమ్సు సలహా

లండను, ఆగస్టు 30:—

ఇంతవరకు బ్రిటనులో రష్యను రాయబారిగారుండి ఇప్పుడు రష్యా సహాయ విదేశాంగమంత్రిగా నియమితులైన ఐవాన్ మెయిస్కీగారు లండను వచ్చిరి. బ్రిటిషు విదేశాంగమంత్రియగు ఈడెనుగారు క్విబెకునుండి లండనుకు రాగానే మెయిస్కీగారితోను బ్రిటనులో అమెరికా సంయుక్తరాష్ట్రముల రాయబారియను వైశాంటుగారితోను సంభాషింతురు. రష్యా, బ్రిటను, అమెరికా సంయుక్తరాష్ట్రములు, ఈ మూడు రాజ్యముల తరపున చర్చిలు, రూజ్వెల్టు, స్టాలిను గార్లొకచోట సమావేశమగుటకు ఈ సంభాషణల మూలంగా దారి యేర్పడునని బ్రిటిషు ప్రముఖులనుకొనుచున్నారు. స్టాలిను సోవియటు సర్వసేనాని కనుక వారికి రష్యాకు సంబంధించిన సైనిక విషయము లామూలాగ్రముగా తెలుసు. యూరోపు యుద్ధము అతి ముఖ్యమగు ఘట్టమునకు వచ్చుచున్న ఈ సమయమున రష్యాతో ఒడబాటు అత్యావసరము.

లండను టైమ్సు సలహా

"రష్యా సహకారము లేనిది, యూరోపులోగాని దూరప్రాచ్యములోగాని శాశ్వతముగా శాంతి ఏర్పడజాలదు. రష్యా జపానుతో యుద్ధము చేయుటలేదను మిషతో జపాను యుద్ధవిషయమై చర్చలు జరుగు సమావేశములకు రష్యాను ఆహ్వానించకపోవుట విశేషము కాదు. అమెరికా సంయుక్తరాష్ట్రములీ యుద్ధములో పాల్గొనకముందు ఆదేశముతో యుద్ధసమస్యలను గురించి మనము చర్చించుచునే యుంటిమి. రష్యా సహాయము లేనిది జర్మనీని జయించుకార్యములుగాని శాశ్వత శాంతిని ప్రతిష్ఠించు కార్యములుగాని ఫలప్రదములు కావు.

రష్యా బ్రిటను అమెరికా సంయుక్తరాష్ట్రముల మధ్యసహకారము రెండుపద్ధతులపై కుదరవచ్చును. యుద్ధానంతరం, యూరప్తు యూరోపుఖండము విషయమునను ఎట్టి విధానము ననుసరించవలెనను సంగతిని మూడు రాజ్యములుకలసి నిర్ణయించుట మొదటిపద్ధతి. ప్రతి సందర్భములో కార్యనిర్వహణములో మూడు రాజ్యములును పాల్గొనకపోయినను సమిష్టిబాధ్యతమాత్రము వహించవలసి యుండును.

రెండవపద్ధతి ఏమనగా బ్రిటను అమెరికా సంయుక్తరాష్ట్రములు, పశ్చిమ యూరోపులోను తూర్పు యూరోపులో రష్యాయును శాంతిని కాపాడుటకు అవ్వటి చిన్నరాజ్యముల సలహాలతో ఒక విధానమును నిర్ణయించవలెను.

మొదటిపద్ధతి చాలా సవ్యమైనది. చాలామంది బ్రిటిషు అమెరికను రష్యను ప్రముఖులు దానిని ఒప్పుకొనుచున్నారు. ఐనప్పటికి కడచిన కొన్నివారములలో బ్రిటిషు అమెరికను కార్యక్రమమును నూడగా రెండవపద్ధతినే అభిమానించుచున్నట్లు విశదమైనది." అని లండను టైమ్సుపత్రిక వ్రాసినది.

కాకసస క్రిమియాలలో శత్రుసేనలకు అపాయము

మాస్కో, ఆగస్టు 30:—

యూక్రేను ఆగ్నేయభాగముయొక్క దక్షిణకోస్తాలో టాగన్‌రాగును సోవియటు సేనలు ఆక్రమించుకొనినవి.

టాగన్‌రాగు ప్రాముఖ్యం

టాగన్‌రాగు పతనము యొక్క విలువ అపారము. యూక్రేను ఆగ్నేయ భాగమున ఇచ్చటికి ఈశాన్యమునున్న స్టాలినో నగరమునందును, క్రిమియా కాకససు రంగములలోను గల జర్మను సేనలకు అత్యంత ప్రమాదకరమగు పరిస్థితులేర్పడును. ఈ మహత్తర విజయమునకు సంతసము వెలిబుచ్చుచు స్టాలినుపంపిన సందేశము: "భయంకర యుద్ధములుచేసి మన సేనలు టాగన్‌రాగులోని జర్మనులను చెల్లాచెదరు చేసినవి. మన ఆశ్వికదళములు టాంకుదళములు శత్రుబలముల వెనుకప్రక్కకు చేరి కలవరము కలిగించి గెలుపు సమకూర్చుకొనెను. టాగన్‌రాగు పతనముతో రాస్టాపుచుట్టు ప్రక్కలు యావత్తు శత్రువిముక్తమైనవి. పైబక్ అశ్వికదళములు స్టాలిన్‌గ్రాడుటాంకు దళములు; క్వెట్టిల్ కాకర్మేవ్ జెరాసిమెంకో ఖామెంకోగార్లు క్రింది కాల్బలము, ఖిర్కిన్‌గారి విమానదళము, టాగన్‌రాగు యుద్ధములో చూపిన పౌరుషము ప్రత్యేక స్తుతిపాత్రము. నూరవ తుపాకి సైనికులడివిజను, 416 వ తుపాకి సైనికుల డివిజను టాగన్‌రాగు డివిజనులు అసామాన్యముతో వ్యవహరించును. మిగత దళములుకూడ అతిసాహసముతో పోరుసలిపినవి. అందరికిని అభినందనములు. యుద్ధభూమిలో మృతినొందిన మనవీరులు శాశ్వతకీర్తి ప్రతిష్ఠించుకొనిరి."

స్టాలినో - పోల్టావా గీతమండి శత్రువు వెనుకకు మరలును

యూక్రేను ఆగ్నేయ భాగమున స్టాలినో కొరకు జరుగు యుద్ధమునకును, ఖార్కొవు చుట్టుప్రక్కల జరుగు యుద్ధమునకును సంబంధము లేకపోలేదు. స్టాలినోనుండి, ఖార్కొవుకు సైరృతిగా నున్న పోల్టావా దరకుగల గీతమీదనుండి వెనుకకు తగ్గుచేయుచుండిన శత్రువు తలచుచుండవచ్చును. ఇచ్చట రష్యను లింకను యుద్ధం ప్రారంభించిన స్థలములనుండి శత్రు తిరోగమనము ప్రారంభమయ్యె యుండును.

ఆజోవు సముద్రతీరమున శత్రువు టాగన్‌రాగుపంటి ముఖ్యస్థలములను కాపాడుకొనలేడని విదితమైనది.

ఈ పట్టణమును శత్రువు ఖాళీచేసినట్లు సోవియటు ప్రకటనలోను, జర్మను ప్రకటనలోను కూడ కలదు.

విజయోత్సవ సూచకంగా మాస్కో నగరములో 124 సోవియటు ఫిరంగులు నేటి రాత్రి గుండ్లు వ్రేల్చును.

ఖార్కొవు ప్రాంతమున యుద్ధము

ఖార్కొవుకు పడమర చాలాచోట్ల తమ రక్షణ శ్రేణులను సోవియటుసేనలు భేదించి ఇంకను ఆగక పురోగమనార్థము తుములముగా పోరు సాగించు చున్నట్లు జర్మను ప్రభుత్వ వార్తాసంఘమే ఒప్పుకొన్నది. జర్మనులు బాంబరు విమానాలను ఎక్కువగా తెప్పించి వాడుచున్నారు. రష్యను పైటరు విమానములు వాటిలోదూరి వాటిని ఆకసములో కనుపింపకుండ చెల్లాచెదరు చేయుచున్నవి. విమానదళ టాంకుదళ సహాయముతో విజృంభించు సోవియటు బలమును ఎదుర్కొనలేక ఫిరంగుల కాల్బలకు ఆగలేక శత్రువు ఖార్కొవుకు పడమరను దక్షిణమునను, ఇష్టములేకపోయినను క్రమక్రమముగా వెనుకకు మరలుచున్నాడు. ఖార్కొవుకు 100 మైళ్ళ పడమర జెనికోవును పట్టుకొనుటకు రష్యనులు ఘోరయుద్ధము సాగించి కృతకృత్యులైరి. ప్రతి కొండను రక్షణ స్థానముగా ఉపయోగించుకొనుచున్నను శత్రువు నిలువజాలకొనగలుగుటలేదు. మీరు పారిపోయినచో, హిట్లరు మిమ్మును క్షమించడని శత్రుసైనికాధికారులు తమ సైనికులను బెదరించుచున్నారు.

ఖార్కొవును శత్రువు మరల వశపరచుకొనజాలడు

ల్యూబోటినపట్టణము రష్యనుల చేతికి వచ్చుట చాలా ముఖ్యమైన సంగతి. ఇక్కడినుండి తిరుగుదాడి సాగించి ఖార్కొవును తిరిగి ఆక్రమించుకొన వచ్చునని శత్రువుకు గల తలపు భగ్నమైనది. ఈ పట్టణమునుండి బయటపడుపోవు మార్గములను ఛేదించుటకు రష్యనులు పూనుకొనగా చుట్టుముట్ట బడుదుమను భయముతో శత్రుసేనలు తమంతట తామే కాలికి బుద్ధిచెప్పెను.

ఖార్కొవుకు సైరృతిగానున్న క్రాస్నోగ్రాడును రెండు దిక్కులనుండి రష్యనులు సమీపించిరి. ఈ పట్టణమును రక్షించుకొనుటకుగాను శత్రువు నుప్పించు కాల్బలములు మృత్యువుపాలగుచున్నవి. విమానములు నేలకు రాలుచున్నవి.

ఇతర రంగములు

మాస్కోరంగ దక్షిణభాగమున బ్రియాన్స్కుకు దక్షిణమున సోవియటు సేన మరికొన్ని మైళ్లు ముందుకు పోయెను.

స్మాలెన్స్కు రంగమున బియాజ్మాకు సైరృతిగాను, బియాలీకి దక్షిణముగాను రష్యను సేనలు తలపడినవని జర్మను రేడియో ప్రకటించెను.

డెన్మార్కు రాజదంపతుల నిర్బంధం

స్టాకుహోం, ఆగస్టు 30:—

డెన్మార్కు రాజైన క్రిస్టియనున్నూ డెన్మార్కు రాణియైన అలెగ్జాండ్రినున్నూ అరెస్టుచేయబడిరి. డెన్మార్కునుంచి స్వీడెనుకు వచ్చిన ప్రయాణీకులు యీక్రింది రీతిగా చెప్పిరి. ఆదివారంనాడు 200 మంది సోల్జర్లు పోర్టెనుఫ్రైవర్డకు వచ్చిరి. డెన్మార్కు రాజున్నూ రాణియున్నూ జైదీలుగా పట్టుకోబడిరని జర్మను కాపైను ప్రకటించెను. యువరాజున్ను యువరాణియున్నూ రాజకుటుంబములో మిగిలినవారందరును అమలినేబోర్గువద్ద నిర్బంధప్రవాసములో ఉంచబడియున్నారు.

డేనిషు సైనికోద్యోగులందరును (రిజర్వులు రిజర్వు ఆఫీసర్లు) అరెస్టుచేయబడిరి.

డేనిషు సేనలతో పోరాటం

కోపెను హాగెను నగరానికి ఖమీపంగా యేర్పడువద్ద డేనిషు సైనికులు జర్మనుసైనికులతో నేటి సాయంకాలం కూడా పోరాడుచు నే యున్నారు కూడా సాగెను, జుమిరింగు, సెల్బీ, ఆల్బర్గ్, విబోర్గు, ఆరూసు, డ్రెస్నా, ఫ్రెడెరీషియా, స్వెండ్‌బోర్గు ఆనుపట్టణములన్నింటిలో ఆదివారంనాడు సమ్మెలు జరిగెను.

డెన్మార్కు ప్రభుత్వవర్గం అరెస్టు

డెన్మార్కు ప్రభుత్వవర్గమునకు చెందిన మంత్రులు కార్యదర్శులు జెయిళ్లలో ఉంచబడిరి. లేదా వారివారి యిండ్లలో నే స్వగృహనిర్బంధములో ఉంచబడిరి. డెన్మార్కులోని యూదులను హింసించుట ఆరంభింపబడెను. కోపెన్‌హాగెను నగరంలోని యూదీయనాయకుడగు సి. బి. హెన్రిక్సు గారు (72 సం॥ వయస్సు) అరెస్టు చేయబడెను. మరొక 50 మంది యూదులు అరెస్టు చేయబడిరి.

డెన్మార్కురాజు రాజ్యపరిత్యాగం

సోమవారంరాత్రి టర్కీలోని అంకారా రేడియో ఇట్లు ప్రకటించెను:—

డెన్మార్కు రాజైన క్రిస్టియనుగారు రాజ్యపరిత్యాగము చేసిరని ధృవపడని వార్తల ద్వారా తెలియుచున్నది.

డెన్మార్కును రక్షించడం జర్మనీ బాధ్యత!

లండను, ఆగస్టు 30:—

జర్మను రేడియోలో ఇట్లు ప్రకటింపబడెను:— డెన్మార్కు దేశమును రక్షించే బాధ్యతను జర్మను సైనికాధికారులు వహించారు. యుద్ధము జరిగినంతకాలము ఈ బాధ్యతను జర్మనీ వహించును అని జర్మనీలోని ప్రముఖులు అనుచున్నారు.

జర్మను సేనాధిపతి సర్వాధికారం వహించుట

స్విజర్లాండు రేడియోలో ఇట్లు ప్రకటింపబడెను. కోపెనుహాగెను నగరంవద్ద కోజెన్‌బర్గుస్టేషనును జర్మను లాక్రమించి పిమ్మట జర్మనుసైనికులకు డెన్మార్కు సైనికులకు కొన్ని చిల్లర పోరాటములు జరిగెను. అని స్వీడెనులోని డెన్మార్కు రాయబారి చెప్పెను. కోపెన్‌హాగెను రేవులోని మంగుసామగ్రుల కోతీ ధ్వంసం చేయబడెను.

జర్మనుసేనాధిపతియే డెన్మార్కులోని యావత్తు ప్రభుత్వాధికారమును వహించి చలాయించుచున్నాడని జర్మను కంట్రోలులోని డెన్మార్కు రేడియోలో నేడు చెప్పబడెను. అటువంటి అత్యవసర పరిస్థితులు ఎందుకు ఏర్పడెనో తెలియజేస్తూ కొన్ని కొత్త సమాధానములు చెప్పబడెను. కొత్తగా అధికారం వహించిన సర్వసేనాధిపతి తన యిష్టానుసారం న్యాయశాసనములను మార్చవచ్చును. న్యాయవిచారణ విధానమును మార్చవచ్చును. దేశపు ఉద్యోగులపైన అజమాయిషీ చేయుటకై కంట్రోలరు ఆఫీసరులను నియమించవచ్చును.

500 డేనిషు ప్రముఖులు తప్పించుకొని పోయిరి

లండను, ఆగస్టు 30:—

డెన్మార్కులోని కన్సర్వేటివ్ పార్టీకి చెందిన నాయకప్రముఖులు చాలామంది అరెస్టుచేయబడిరి. నాకాదళశాఖకు చెందిన వారును మిలిటరీ పోలీసు భటులున్ను సాధారణపౌరులును సుమారు 500 మంది డెన్మార్కువాసులు కొన్ని యుద్ధనౌకలమీద యెక్కి స్వీడెనుకు రాత్రివేళ పారిపోయిరి. పిరి నావలు పోకూడుంటే వానిపై జర్మను విమానాలు బాంబులు వేయసాగెను. మరకిరంగులను కాల్చెను. అయినప్పటికీ వారందరూ స్వీడెనులోని రేవులకు చేరుచునే యున్నారు. అక్కడకు వారు చేరినపిమ్మట, వారిలో సైనికులైనవారు నిర్బంధ ప్రవాసములో ఉంచబడుదురు. సాధారణపౌరులనువారు స్వేచ్ఛగా విడిచిపెట్టబడుదురని అల్లయిహండా అను పత్రిక వ్రాసెను.

(4..వ పేజి చూడుడు)

'ద. ఆఫ్రికా భారతీయ సమస్య ప్రపంచశాంతికి భంగకరం'

డర్బాన్, ఆగస్టు 30:—

గాంధీగారు 1894 లో స్థాపించిన ఇండియన్ నెటాల్ కాంగ్రెసును భారత ప్రభుత్వం ఆమోదించింది. దీనికి ప్రతిగా ఇంకొక సంస్థ యేదీ ప్రారంభించ బడకుండా భారత ప్రభుత్వం చూస్తుంది. అని ద॥ ఆ॥ ఇండియన్ హైకమిషనరు సర్ షాఫత్ అహ్మద్‌ఖాన్‌గారు కాంగ్రెసు ప్రారంభోపన్యాసంలో మాట్లాడుతూ ఇంకా ఇట్లా చెప్పారు.

"ఇల్లాంటి బలమైన సంస్థ ఉండటం చాలా అవసరం, ముఖ్యం. భారతీయుల్లో విభేదాలు కల్పించేవాడు భారతజాతికి అంతా అన్యాయం చేసినవాడౌతాడు.

ఇప్పుడు ఉండే వారిలో 100 కి 85 మంది ఇక్కడ పుట్టి, ఇక్కడ పెరిగినవారే. మీకు స్తన్యమిచ్చి పెంచిన దేశానికి ద్రోహముచెయ్యక దాని శ్రేయానికే కృషి చేయ్యాలి అయితే అనేక విధాల ఈ దేశములో నివాసము చెయ్యటం కష్టతరమౌతూన్నపుడు అల్లాంటి భావాన్ని కలిగించుకోవటము కష్టతరమే కావచ్చు. కాని ఇది తాత్కాలికమైన అవస్థేఅవుతుం దనుకుంటాను. ఈ దేశములో పరభావము సామరస్యము కలిగిన బిరోపీయులు ఎంత మందో ఉన్నారన్న మాట మరువకూడదు.

వెగ్గింగు శాసనము

దక్షిణాఫ్రికాలోని భారతసమస్య ప్రపంచశాంతికే ముప్పు అయింది. దీన్ని కారణంగాతీసుకొని జపాను జర్మను రేడియో ఆసియాఖండాన్నంతా ఆఫ్రికాపై పురి ఎక్కిస్తున్నాయ్. ఇంగ్లండులో కూడా దీనికి వ్యతిరేకంగానే ప్రజాభిప్రాయం ఉంది. భారతీయుల్లో శాసనం నిస్పృహనూ, నిరాశను కలిగించింది. ఇదినిజంగా ఇంపైరు సంబంధించిన సమస్యకాదు. దీనికి జనం విరుగుడు కనిపెట్టాలి.

భారతప్రభుత్వవైఖరి

ఈ విషయంలో భారతప్రభుత్వము వైఖరి మొదటినుంచీ గూడా స్పష్టంగానే ఉంది. యుద్ధానంతరం మిత్రమండలి ఆశిస్తున్న నూత్నప్రపంచ వ్యవస్థకు ఇది అనుగుణంగా లేదనీ, ఈ శాసనం వినాశకరంగా ఉందనీ భారతప్రభుత్వం తీవ్రంగా ఖండించింది. ఈ సందర్భంలో నేటాల్‌లోని భారతీయులంతా ఒక్కమాటపై ఉండాలని నా విన్నపం.

భారతీయుల అవసరాలు

భారతీయులకు మంచి గృహవసతి అవసరం, ఇంతవరకూ ఇందుకై యత్నం జరగలేదు. భారతీయులు గౌరవంగా, బ్రతకటానికి సౌకర్యాలు కూర్చుటం లేకపోగా భారతీయులు పట్టాల్లో ఊరికే చొరబడి ఆక్రమించుకు పోతున్నారనే నెపంపై అక్కడనుంచి బహిష్కరించటానికి ఆఫ్రికా ప్రభుత్వం వెగ్గింగ్ శాసనాన్ని అమలుజరుపుతోంది. ఒక్క భారత ప్రజాప్రభుత్వమే గాక యావత్ప్రపంచం దీన్ని గర్హిస్తోంది. భారతీయులకు పురపాలక సంఘాల్లోనూ, పార్లమెంటరీ సంస్థలకు ఓటింగ్ హక్కు నివ్వాలి. స్వల్పవిషయాలను కొంచెంతలుచేసి దేశాలకు దేశాలకు మధ్య కొర్పజ్ఞాలు పెంచుకోవటానికి బరులు టౌనుకౌన్సిళ్లలో వాళ్లు విజ్ఞులు కలసి కృషిచెయ్యటం మంచిది.

ఆందోళన చెయ్యాలి

ఓటింగ్ హక్కుకోసం నెటాల్ కాంగ్రెసు ఆందోళనచెయ్యాలి. లేకపోతే ఈ జాతి విరోధం పెచ్చు పెరుగకతప్పదు. నేటాలు ఇండియన్ కాంగ్రెసులో పేరు ప్రతిష్ఠలుగల ప్రతి భారతసంఘానికి ప్రాతినిధ్యముంది. నిరోధశాసనాలు రాకుండా భారతీయులు కలసి మెలగాలి. ఈ రంగజాడ్యాన్ని తొలగించటానికి కాంగ్రెసు కంకణంకట్టుకోవాలి. ఆర్థికసమస్యలనూ, మత విభేదాలను రేకెత్తించి మనలో మనకు తగవులు పురికొల్ప అవతలివారు ప్రయత్నించవచ్చు. ఇల్లాంటివాటికి లొంగకద్దు. యువకులకు నాయకుల స్వల్పతగవులతో ప్రసక్తి లేదు. అందువల్ల అల్లాంటి ఆటలేమీ సాగవు. "అని నా నమ్మకం" అని ఖాన్‌గారు అన్నారు.

భారతీయుల్లో ఏకీభావానికై కృషి చేసిన డా॥ సాఫత్ అహ్మద్ ఖాన్‌గారి యొక్క ఇతరులయొక్క సేవకు ప్రశంసిస్తూ కాంగ్రెసు తీర్మానంచేసింది.

హెన్సుకు మతి చెడిందా?

(:)

లండను, ఆగస్టు 31:—

రుడాల్ఫ్ హెస్ చిత్తస్వాస్థ్యము లేక నిరుత్సాహియై మనోవైకల్యమును కలిగియున్నాడు. జనరల్ వాన్ ఆర్నిమను నిర్బంధంలో ఉంచినచోటుకు చాలా దగ్గరలోనే ఒక ఇంట్లో ఇతన్ని అట్టిపెట్టారు. నల్గురు ఎప్పుడూ కాపలాకాస్తూ ఉంటారు. దైహికంగా అతడు దృఢంగానేకన్నాడు. రెండేండ్ల క్రితం స్కాట్లాండులో దిగినపుడు బ్రిటనులో తన పైపుకు కొంతమందికి ద్రోహులని చేరదీయలేకపోతామా అనుకున్నాడు. ఇప్పుడో నిస్పృహుడైనాడు. బ్రెండెన్ బ్రాకెన్ చెప్పినట్లు ఊరికే వాగుతున్నాడు. ఇతని కేమన్నా మతి చెడిందాఅన్నట్లు మాట్లాడుతూ ఉంటాడు.

సరిహద్దురాష్ట్రంలో రాజకీయఖైదీల విడుదల

సరిహద్దురాష్ట్ర మంత్రిప్రకటన

పెషావరు, ఆగస్టు 30:—

సరిహద్దురాష్ట్రంలో నెరసాలల మంత్రి ఖానసమింజనుగారు యీ వారే విలేఖరులతో మాట్లాడుతూ, సరిహద్దురాష్ట్రంలో నెరసాలలలో వున్న రాజకీయ ఖైదీలలో మిక్కిలి హెచ్చుమంది వదలడానికి అవకాశం వుందని చెప్పిరి. వీరు యెల్లుండి హరిపూరు వెళతారు. అక్కడ ఖైదీలతో స్వయంగా మాట్లాడుతారు. సహేతుకములైన వారి యిబ్బందులను తొలగించేందుకు ప్రయత్నిస్తారు. అటుపిమ్మట వీరు అబ్బాటాబాదు వెళతారు. అక్కడ వున్న రాజకీయ ఖైదీలతో ఖాను అబ్దుల గఫ్ఫారుఖాను, మహమ్మదు యూసఫుగార్లకున్ను మరికొందరికిన్నీ జబ్బుగా వుందని తెలిసింది గనుక వీరు వారిని స్వయంగా చూస్తారు.

డెన్మార్కు రాజదంపతుల నిర్బంధం

స్టాకుహోం, ఆగస్టు 30:—

డెన్మార్కు రాజైన క్రిస్టియనున్నూ డెన్మార్కు రాణియైన అలెగ్జాండ్రినున్నూ అరెస్టుచేయబడిరి. డెన్మార్కునుంచి స్వీడెనుకు వచ్చిన ప్రయాణీకులు యీక్రింది రీతిగా చెప్పిరి. ఆదివారంనాడు 200 మంది సోల్జర్లు పోర్టెనుఫ్రైవర్డకు వచ్చిరి. డెన్మార్కు రాజున్నూ రాణియున్నూ జైదీలుగా పట్టుకోబడిరని జర్మను కాపైను ప్రకటించెను. యువరాజున్ను యువరాణియున్నూ రాజకుటుంబములో మిగిలినవారందరును అమలినేబోర్గువద్ద నిర్బంధప్రవాసములో ఉంచబడియున్నారు.

డేనిషు సైనికోద్యోగులందరును (రిజర్వులు రిజర్వు ఆఫీసర్లు) అరెస్టుచేయబడిరి.

డేనిషు సేనలతో పోరాటం

కోపెను హాగెను నగరానికి ఖమీపంగా యేర్పడువద్ద డేనిషు సైనికులు జర్మనుసైనికులతో నేటి సాయంకాలం కూడా పోరాడుచు నే యున్నారు కూడా సాగెను, జుమిరింగు, సెల్బీ, ఆల్బర్గ్, విబోర్గు, ఆరూసు, డ్రెస్నా, ఫ్రెడెరీషియా, స్వెండ్‌బోర్గు ఆనుపట్టణములన్నింటిలో ఆదివారంనాడు సమ్మెలు జరిగెను.

డెన్మార్కు ప్రభుత్వవర్గం అరెస్టు

డెన్మార్కు ప్రభుత్వవర్గమునకు చెందిన మంత్రులు కార్యదర్శులు జెయిళ్లలో ఉంచబడిరి. లేదా వారివారి యిండ్లలో నే స్వగృహనిర్బంధములో ఉంచబడిరి. డెన్మార్కులోని యూదులను హింసించుట ఆరంభింపబడెను. కోపెన్‌హాగెను నగరంలోని యూదీయనాయకుడగు సి. బి. హెన్రిక్సు

ఖార్కొవు

(4..వ పేజి తరువాయి)

గారు (72 సం॥ వయస్సు) అరెస్టు చేయబడెను. మరొక 50 మంది యూదులు అరెస్టు చేయబడిరి.

డెన్మార్కురాజు రాజ్యపరిత్యాగం

సోమవారంరాత్రి టర్కీలోని అంకారా రేడియో ఇట్లు ప్రకటించెను:—

డెన్మార్కు రాజైన క్రిస్టియనుగారు రాజ్యపరిత్యాగము చేసిరని ధృవపడని వార్తల ద్వారా తెలియుచున్నది.

డెన్మార్కును రక్షించడం జర్మనీ బాధ్యత!

లండను, ఆగస్టు 30:—

జర్మను రేడియోలో ఇట్లు ప్రకటింపబడెను:— డెన్మార్కు దేశమును రక్షించే బాధ్యతను జర్మను సైనికాధికారులు వహించారు. యుద్ధము జరిగినంతకాలము ఈ బాధ్యతను జర్మనీ వహించును అని జర్మనీలోని ప్రముఖులు అనుచున్నారు.

జర్మను సేనాధిపతి సర్వాధికారం వహించుట

స్విజర్లాండు రేడియోలో ఇట్లు ప్రకటింపబడెను. కోపె

ప్రకటన

విశాఖపట్టణము జిల్లా బోర్డు యాజమాన్యములోనున్న ప్రాథమిక పాఠశాలలో, హయ్యరు గ్రేడు, సెకండరీ గ్రేడు ఉపాధ్యాయిని పదవులకున్నూ, సెకండరీ స్కూళ్లలో సెకండరీ గ్రేడు ఉపాధ్యాయ పదవులకున్ను, ఇందు గురించి నియమితమయిన, నమూనాలో దరఖాస్తులు జిల్లా బోర్డు ప్రెసిడెంటుగారికి 5-9-43 లోగా చేరునట్లుగా అన్ని కులములలోను అర్హత గలవారినుండి పిలువబడినవి. దరఖాస్తు ఫారములు ఒక్కొక్కటి ఒక 1 రు. చొ॥ పొందవచ్చును.

(సం) జి. జగన్నాధరాజు,
అధ్యక్షుడు.

జిల్లాబోర్డు ఆఫీసు, విశాఖపట్నం. 25-8-43

బెంగుళూరు ప్రావిడెంటు ఇన్సూరెన్సు కార్పొరేషను లిమిటెడ్.

(స్థాపితము : 1939)

హెడ్డాఫీసు :-"ఏషియాటిక్ బిల్డింగ్స్"
బెంగుళూరు సిటీ.

ధారాళమైన షరతులపైనను, వంశపారంపర్యమైన కమీషను పద్ధతులపైనను ఇండియాలో అంతటా మేము ఏజెంట్లను నియమించుచున్నామని తెలియజేయుటకు సంతసించుచున్నాము. వారు నెలకు సుల భంగా రు. 100/-లు సంపాదించుకొనవచ్చును. మానవసేవ చేయదల్చినవారికి, దేశం యొక్క ఆర్థికస్థితిని అభివృద్ధి చేయగోరువారికి యిది దివ్యమైన తరుణం. ఎందు కనగా, ఈ పాలసీలు అందరికీ తగియుండును.

పింగళి వెంకట్రామారెడ్డిగారు,
డైరెక్టరు:—1. ఏషియాటిక్ గవర్నమెంటు సెక్యూరిటీ లైఫ్ ఆస్యూరెన్సు కంపెనీ లిమిటెడ్, బెంగుళూరు సిటీ. 2. బొంబాయి లైఫ్ అస్యూరెన్సు కంపెనీ లిమిటెడ్, బొంబాయి. 3. ది యూనియన్ లైఫ్ లిమిటెడ్, బొంబాయి. 4. మినర్వా మిల్సు లిమిటెడ్, బెంగళూరు, 5. హోడ్రక్ మిల్సు లిమిటెడ్, బొంబాయి. 6. జౌడ్ సుగర్ కంపెనీ, లిమిటెడ్, బొంబాయి. 7. సింధియా స్టీం నావిగేషన్ కంపెనీ లిమిటెడ్, బొంబాయి. 8. ఈస్ట్రిన్ బంకరర్సు (ఇండియా) లిమిటెడ్, బొంబాయి. 9. ఈస్ట్రిన్ బంకరర్సు (బర్మా) లిమిటెడ్, బొంబాయి. 10. నరోత్తం లిమిటెడ్, బొంబాయి. 11. కో ఆపరేటివ్ డొమినియన్ బ్యాంకు లిమిటెడ్, హైదరాబాదు. (డక్కన్) సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ అడ్వయిజరీబోర్డునందు సభ్యుడు, దేశముఖ్, జమీందారు, బ్యాంకరు, ఆనరరీ సెషన్సు జడ్జి, హైదరాబాదు (డక్కన్) చైర్మెను.

హెచ్. వెంకటరామయ్యగారు,
డివిజనల్ సూపరింటెండెంటు, ఏషియాటిక్ గవర్నమెంటు సెక్యూరిటీ లైఫ్ ఆస్యూరెన్సు కంపెనీ, లిమిటెడ్, బెంగుళూరు సిటీ. మానేజింగ డైరెక్టరు.

ఈ కార్పొరేషన్ యొక్క
ముఖ్యాంశాలు

1. ఇన్స్యూరెన్సు చట్టం ప్రకారం మైసూరు, బ్రిటిష్ ప్రభుత్వాలవద్ద డిపాజిట్లు చేయబడినవి.

2. బలమైన పలుకుబడిగల డైరెక్టరేటు. 18 సం॥ముల అనుభవము గల డైరెక్టరు యొక్క నిర్వహణము.

3. అండర్ రైటు చేయబడిన వ్యాపారం 7 లక్షలు పైగా కలదు. ప్రతినిధులు 400 మందికి మించియున్నారు.

4. జీవితఫండు 135% కు మించినది.

5. జీవితమంతకు, జాయింటు లైఫ్ యెండోమెంటు, క్రింద మెడికల్ పరీక్షతో రు. 200/- 300/- 400/- 500/-ల పాలసీలు జారీచేయబడును. రు. 25/-ల పాలసీలు గూడ కలవు.

ఇతరవివరాలకు వ్రాసి తెలిసికొనవచ్చును.

కుష్ఠు, బొల్లివైగెరా

మేహమచ్చలు, సెగ, సవాయివ్యాధులకు గ్యారంటీ చికిత్స: క్యాటలాగు ఉచితము
జి. వి. రెడ్డి, ప్రొప్రయిటరు, బి. రెడ్డి & కో. (రిజిస్టర్డు) గోపాలపురం, తూ॥ గో॥ జిల్లా.

సవామేహం, మేహ పొడలకు

పాలసుగంధితైలం

సవామేహము, మేహ పొడలు, మచ్చలు, చర్మరోగములు, కీళ్లనొప్పులు మొదలగు వాటిని ఖండించుటలో సిద్ధాయుధం.
20 తు॥ డబ్బి రు 1-12-0. వి. పి. రు 0-9-0.
పి. శి. ఏ. అండ్ కంపెనీ,
ఆయుర్వేదసమాజం, పెరిదేపి, నెల్లూరుజిల్లా.

గంటలపంచాంగం

స్వభాను సం॥ భాద్రపద శు॥ ద్వితీయ 1943 సం॥ సెప్టంబరు 1 బుధవారం

బు॥ స్వ తె 4-21 ఉ ఫ తె 6-10 జ్ఞా॥ ఉ 11-58 ల 1-42 కు.

శు॥ తృతీయ సెప్టంబరు 2 గురువారం

సు॥ తృ తె 5-12 హస్త పూర్తి జ్ఞా॥ ఉ 3-4 ల 4-46 కు.

ఆంధ్రపత్రిక

స్వభాను సం॥ భాద్రపద శు॥ ప్రథమ మంగళవారము

చలామణి-తగ్గింపు ప్రయత్నాలు

"మిగిల్చి అప్పివ్వండి". అనునది భారతప్రభుత్వము వారు ఋణపత్రముల విక్రయించుటకు ప్రారంభించిన కొత్త నినాదములలో ఒకటి. దేశమునందిపుడు కావలసినదానికంటె ఎక్కువసొమ్ము తిరుగుచున్నదనియు, దానిని ఖర్చు పెట్టుకొనకయు గుల్చుకొని ప్రభుత్వమువారి యుద్ధ ఋణ పత్రముల కొనవలెననియు దీని అర్థము. భారతప్రభుత్వ వైఖరియం దిది కొంత మార్పునే సూచించు చున్నది. ప్రభుత్వము వారు మిత్రరాజ్యముల తరఫునను స్వంతముగ గూడ యుద్ధ కార్యములకు రోజుకు రు 1 కోటికి పైగా నీ దేశమున వెచ్చించుచున్నారు. దీని ఫలితముగ జూలై 31-వ తేదీతో ముగిసిన వత్సరమున చలామణియందున్న నోట్ల విలువ రు 450 కోట్లనుండి రు 750 కోట్లకు హెచ్చినది. దేశమున ప్రజల కుపయోగించు వస్తువుల పరిమాణము మాత్రము తగ్గిపోయినది. ఒక్కసారిగ నింత సొమ్ము పెరిగిపోవుట వలన చలామణీ విలువ తగ్గిపోవునని యు, వస్తువుల ధరలు అనవసరము పెరిగిపోవునని యు, భారతశాసనసభయందు ప్రజా ప్రతినిధు లెంత హెచ్చరించినను - ప్రభుత్వ సభ్యు లభుడు - వ్యాప్తియం దున్న చలామణి అధికమని గాని, దానివలన ధరలు హెచ్చునని గాని అంగీకరింపలేదు. ప్రజ లందరకును దెలిసిన ఆ విషయమును తాము గూడ అంగీకరించుటకు ప్రభుత్వ సభ్యుల కింత కాలము పట్టినది.

అయితే, ఈ "అదనపు చలామణిని" తగ్గించుటకు ప్రభుత్వము వారిపు డనుసరింప నున్న పద్ధతి ఎంతవరకు సరియైన దనువిషయము విచారణీయము. వ్యాప్తియందున్న సొమ్మును లాగివేయుటకు ప్రభుత్వమువారి దివరకే అదాయపు పన్నును హెచ్చించియుండిరి. అదనపు ఆదాయముల పన్నును విధించిరి. వీనివలన, ధనికులగువారి ఆదాయములో చాలభాగము తిరిగి ప్రభుత్వమునే చేరుచున్నది. ఇదిగాక బ్యాంకులలో ప్రజల డిపాజిటుల పరిమాణము షుమారు 350 కోట్ల వరకు పెరిగెనను విషయమును మరువరాదు. బ్యాంకులీ సొమ్మును ప్రభుత్వ ఋణపత్రముల యందును వాణిజ్యమునందును పెట్టుబడిచేయుచుండును. ప్రభుత్వమువారి రిటీవల, బంగారు మొదలగు లోహములపైనను, ఆహార ధాన్యములు మొదలగువస్తువులపైనను ఋణము లొసగరాదనియు, ఇదివర కొసగిన ఋణముల వసూలు చేసుకొనవలెననియు డిఫెన్సు నిబంధనల క్రింద నుత్తరువు గావించిరి. దీనితో బ్యాంకులకు వాణిజ్యముకొరకు పెట్టుబడిచేయు అవకాశములు తగ్గిపోవును. పెట్టుబడిచేయగోరు బ్యాంకులికతమ సొమ్మును ప్రభుత్వ ఋణపత్రముల కొనుటకే వినియోగించవలసి యుండును. అందుచే బ్యాంకుల కలవాటుపడిన ప్రజలవద్ద నిలువయుండు సొమ్ము ఇక ఏదో నిధముగ ప్రభుత్వ ఋణ పత్రములకే చేరుచుండును.

కనుక ప్రభుత్వమువారిపుడు సాగించదలచిన ప్రచారము, బ్యాంకుల కలవాటుపడని పేదతరగతులనుండియు పల్లెటూళ్లయందలి రైతులనుండియు ధనము నాకర్షించుట కుద్దేశింపబడెనని చెప్పుట తప్పుగాదు. పంటసరకుల వెలలు పెరుగుటచే రైతులయొద్ద 'ధనము మూల్గు' చున్నదని అధికారులు తలంచుచున్నటు లున్నది. ఇది యెంత పొరబాటో, గత మూడు వత్సరములలో వ్యవసాయ పరికరముల వెలలో గల్గిన విపరీత మగు పెరుగుదలను గాంచిన తెలియవచ్చును. సంగ్రామారంభముతో పోల్చినయెడల రైతుల పంటసరకుల వెలలు రెండు రెట్లకంటె పెరుగలేదు. కాని వారు కొనవలసిన పనిముట్ల ధరలు నాల్గురెట్లు హెచ్చెను. పశువుల ధరలు రెండు రెట్లు హెచ్చెను. ఎరువుల వెలలు 3, 4 రెట్లు పెరిగెను. తిండితో పాటు సమానావసర మగు బట్టల ధరలు 4, 5 రెట్లు హెచ్చెను. బట్టలకు ప్రభుత్వమువా రిటీవల నిర్ణయించిన కంట్రోలు రేటులు గూడ, సంగ్రామారంభమునకంటె మూడు రెట్లధికముగ నున్నవి. కుటుంబ ఖర్చు లీ విధము విపరీతముగ హెచ్చిపోయినపుడు వ్యవసాయకులు గాని, పేదతరగతుల ప్రజలు గాని అసలే అల్పమగు తమ ఆదాయమునం దేమి మిగుల్చుకొనెదరు! ప్రభుత్వమువారి కేమి ఋణ మొసగెదరు.

బ్రిటిషు ప్రభుత్వము ఆంగ్ల దేశమునందలి అనవసరమగు చలామణిని వ్యాప్తినుండి తొలగించుటకిట్టి ప్రచారమునే అనుసరించెననుటట నిజమే. కాని అచ్చటి సంగతి వేరు. బ్రిటిషు ప్రభుత్వము సంగ్రామారంభముతోడియు వస్తువుల ధరలకు నిశితమగు కంట్రోలు నమలు జరుపుచున్నది. అచటి ప్రజల కవసరమగు వస్తువుల సంఖ్యలో నూటికి 35 వంతులు 'కంట్రోలు' వస్తువులే. గత నాల్గువత్సరములలో వీనిధరలు 100 నుండి 125 వరకుకంటె హెచ్చలేదు. అందుచే అచటిప్రజలు తమ అదనపు ఆదాయమును మిగుల్చుకొని ప్రభుత్వమునకు ఋణముగ నొసగ గలరు. కలకత్తాయందలి 'ఇండెక్సు' ప్రకారమీ నాల్గువత్సరములలో వస్తువులధరలు 100 నుండి 430 కు హెచ్చెను. ప్రజల ఆదాయము మాత్రము రెట్టింపైన హెచ్చలేదు. అట్టిచో, వారేమి "మిగుల్చు" కొనగలరు. ప్రభుత్వ ఋణపత్రముల నేమి కొనగలరు.

ఈ సొమ్మును ఋణపత్రములయందే పెట్టుబడి చేయుచుటకంటె, ప్రభుత్వమువారు స్థానికముగ పరిశ్రమల నెలకొల్పుటకును, ప్రజోపయోగకర మగు వస్తువుల ఉత్పత్తిని అధిక మొనర్చుటకును వినియోగించిన బాగుండెడిది. ఆ పద్ధతి ననుసరించిన దేశమున వస్తువుల ఉత్పత్తి అధిక మగును. దానితో విపరీత మగు నీ ధరలు గూడ తమంతగనే పడిపోవును. వస్తువులు సరస మగు ధరలకు లభించుటతో, ప్రజలు కూడ తమ ఆదాయమున కొంతయైనను నిలువచేసుకొనుటకు వీలగును. ఇట్టి పరిశ్రమలవలన - సంగ్రామాంత్యమున, విడుదలయై వచ్చు సైనికులకును, ఇతరులకునుగూడ వృత్తుల కల్పించుట సులభమగును. ఆస్ట్రేలియా మొదలగు అధినివేశములు లిట్టి విధానమునే అనుసరించి గత నాల్గు వత్సరములలో దేశీయ పరిశ్రమల నెంతయో అభివృద్ధి పరచుకొనినవి. కాని భారత ప్రభుత్వపుపద్ధతి వేరు.

ప్రతీకారశాసనము

ప్రభుత్వంవారు నిబంధనావళి తయారుచేయుచున్నారు

డా॥ ఖరేగారి ప్రకటన

బొంబాయి, ఆగస్టు 30:—

సెప్టెంబరు మొదటితారీఖున అమలులోనికి రానున్న ప్రతీకారశాసనమునందలి నియమనిబంధనావళిని తయారుచేయు ఇండియా ప్రభుత్వ ఖండాంతరశాఖవారిదివరకే ప్రారంభించిరని నేడు పత్రికాప్రతినిధులతో ముచ్చటించుచు ఖండాంతరశాఖపథ్యుడగు డా॥ ఖరేగారు చెప్పిరి.

మరియు ఆయన యిట్లు చెప్పెను:—

సదరు ప్రతీకారశాసనము సెప్టెంబరు 1 తేదీన అమలులోనికి వచ్చినను సామాన్య పరిస్థితులలోను, ప్రత్యేక పరిస్థితులలోను అనువర్తించునిబంధనలు చేయుపని కొంత కాలమునకుగాని పూర్తికాదు. నిబంధనలు చేయుపని పూర్తియగునో వానిని దక్షిణ ఆఫ్రికాకు వర్తింపజేయుటలో కష్టమేమియు నుండదు. శాసనమునందలి మరతులన్నిటిని దక్షిణఆఫ్రికాకు వర్తింపజేసినను, వారికి కలుగునష్టము అతిస్వల్పమని నాస్వంత అభిప్రాయము.

పౌరతంత్ర్యమువలన కలుగుచున్న యిబ్బందులు

భారతదేశము అస్వతంత్రదేశమగుటవల్లను, భారతప్రభుత్వము మరియొక ప్రభుత్వమునకు లోబడియున్నదగుటవల్లను ఇండియాప్రభుత్వము గైకొనుచర్యలన్నియు పరిమితములుగా నుండక తప్పదు. ఐనను, ప్రభుత్వమువారు ప్రతీకారశాసనమును గానించి మొదటిసారి విదేశములయందలి భారతీయులహక్కులను రక్షించుటకు నడుములు కట్టిరి. ప్రస్తుత స్థితిగతులలో యింత మాత్రము చేయగలుగుటయే గొప్ప.

విదేశములలో భారతీయులకు సమాన హక్కులు

సింహళసమస్య గొప్ప సమస్యలోనిది. ఐనను, ప్రభుత్వమువారు దాని నెదుర్కొనెదరని విశ్వసించుచున్నాను. భారతీయులు అధికసంఖ్యాకులుగా నివాస మేర్పరచుకొన్న దేశము లన్నిటియందును వివక్షత లేమియు లేకుండ వారికి సంపూర్ణపౌరసత్వ హక్కులు లభింపవలెననుటయే నా యాశయము, వాంఛ అయియున్నది.

బరా

యుద్ధానంతరము బర్మాను పునర్నిర్మించు సమయమున భారతీయుల హక్కులకు భంగము కలుగకుండుటకును బ్రిటిషు, అమెరికనుపౌరులతో బాటు భారతీయులకు సమానప్రతిపత్తి లభించుటకును నేను సర్వప్రయత్నములు గావించెదను.

ఆహారపదార్థముల కొరత

భారతదేశములో ఆహారధాన్యముల కొరత తొలగించు విషయమున ఇండియా ప్రభుత్వసభ్యు లందరికిని సమానమగు శ్రద్ధ కలదు. ఈ సమస్యను చర్చించుటకు ఇండియా ప్రభుత్వమువా రొకసభను సమావేశపరిచి యుండిరి. సభలో సమగ్రముగా చర్చలు జరిగెను. సభవారు గావించిన సలహాలను యిప్పుడు ప్రభుత్వమువారు విచారించుచున్నారు. ప్రస్తుతనుస్థితి నెదుర్కొనుటకుగాను మిగిలిన ప్రాంతములో దొరుకుధాన్యమంతటిని లోటు రాష్ట్రములకు వెంటవెంటనే పంప ప్రభుత్వమువారు చర్యగైకొనిరి. ఇండియానుండి ఆహారధాన్యముల ఎగుమతి పూర్తిగా ఆపివేసిరి.

ఒక ప్రశ్నకు ప్రత్యుత్తర మొసంగుచు దేశమునందలి విదేశసైన్యములకు ఆహారము సరఫరాచేయుటకు జరిగినయేర్పాట్ల సంగతి తనకు తెలియదనియు, విదేశసైన్యములు భారతదేశమును రక్షించుటకు వచ్చియుండుటచే వారికి కావలసిన ఆహారమును భారతదేశము సరఫరాచేయుట సమంజసమే ననియు డా॥ ఖరేగారు సెప్పిరి.

నగరములో డా॥ ఖరేగారు వారము రోజు లుండురు. ఈ కాలములో ఆయన రక్షణార్థులకు చేసిన యేర్పాట్లను తనిఖీ చేయుదురు. స్థానిక హోంకమిటీవారిని కలిసికొని మాటలాడెదరు.

మదరాసు హైకోర్టు

ఢిల్లీ, ఆగస్టు 30:—

మదరాసు హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి గౌ॥ సర్ లయనలు లీచిగారు సెప్టెంబరు 13 నుండి 30 వరకు సెలవు తీసుకొన్నపుడు వారిస్థానే గౌ॥ సర్ వీరమాకెటుగారిని పనిచేయ వలసినదిగ గవర్నరు జనరలుగారు ఉత్తరువు చేసిరి."

యూరోపుదండయాత్ర శీఘ్రారంభం

యూరపులో సంక్షోభం హెచ్చుచున్నది

వాషింగటను, ఆగస్టు 30:—

బల్గేరియాలో రాజకీయ వ్యవహారపరిస్థితులు విషమించినాయి. డెన్మార్కులో తిరుగుబాటు ప్రారంభమైనది. అందువల్ల యూరోపుఖండంమీదకు మిత్రసేనలు దండయాత్ర మరింత శీఘ్రంగా ఆరంభించుటకు తరుణ మాసన్నమగుచున్నది. యూరోపుదండయాత్రను ఉపక్రమించుటకు చర్చిలుగారున్ను రూజవెల్టుగారున్ను ఒక్కతేదీ నిర్ణయించియుందురు. కాని యూరోపులో జరుగుచున్న విషయములనుబట్టి మరింత శీఘ్రంగానే దండయాత్ర ప్రారంభము కావచ్చునని విషయజ్ఞులు చెప్పుచున్నారు

బ్రిటిషు పత్రికల వ్యాఖ్యలు

లండను, ఆగస్టు 30:—

బల్గేరియారాజు మరణంవల్లను, డెన్మార్కులోని తిరుగుబాటువల్లను యూరోపుఖండంలో సంక్షోభం ఎక్కువగుచున్నది అని న్యూసు క్రానికలు పత్రిక వ్రాయుచున్నది. హిట్లరుయొక్క అయిరోహఖండమునే అభేద్యదుర్గము శిథిలమగుచున్నది బల్గేరియారాజు మరణించాడు. డెన్మార్కులో జర్మను సైనికాధికారం ప్రకటింపబడినది. ఇటలీ అంతర్గతంగా సంధికి ప్రయత్నిస్తోంది. ఫిన్లండున్ను హంగరీయున్ను సంధిప్రయత్నాలు చేస్తున్నాయి. కాబట్టి జర్మనుల విషమదశకు ఇవన్నీ అరిష్ట సూచకములై యున్నవి.

దూర ప్రాచ్య వ్యూహరచన

డెయిలీ టెలిగ్రాఫ్ సైనికవిలేఖరి సూచన

లండను, ఆగస్టు 30:—

సైనా ముట్టడిని దింపి జపానుపరత్తుకపైకిలాక్కుపోవటం ఎల్లాగ అని వ్రాస్తూ డెయిలీ టెలిగ్రాఫ్ సైనిక విలేఖరి ఇల్లా వ్రాస్తున్నాడు:—

దీనికిమందు నైరుతి పసిఫిక్, తూర్పు ఆసియా సైన్యాధిపత్యాల కలసి నడిపించటమే. ఇందుకు మూడు సాధ్యాలుఉన్నయి. అస్సాం సరిహద్దును దాటి బర్మాపైకి దాడి వెడలటం మొదటిపద్ధతి. ఇందు వైపరీత్యకరోధాలు, రహదారులు లేకపోవటమూ సర్వ పరనాలు, ఇవన్నీ ఆటంకాలే అవుతాయి. తాత్కాలికంగా రోడ్డు నిర్మిద్దామా అంటే నిలిచే యెత్తులేదు. ఇక సముద్రమార్గమున రంగూన్ మండా దండయాత్ర చెయ్యడం రెండవపద్ధతి. అందువల్ల వశంకావచ్చు కాని బర్మారోడ్డు మన చేతిలోకి అంత మాత్రానే రాదు. యూడవదిగూడా సముద్రమార్గాన జరపదలచిన దండయాత్రా విధానమే. మాల్మీన్, టవాయిలుగుండా రంగూన్ వరకూ సముద్రమార్గాన దండయాత్ర జరపటం - కూర్చున్న సయాంలో దెబ్బతీసి బాంగ్ కాక్ సులయాల మధ్య జపానువాళ్లు నిర్మిస్తున్న రైలుమార్గాన్ని భేదించటం.

దూర ప్రాచ్య సేనాసమవేశం

చుంకింగ్, ఆగస్టు 31:—

ఇ. పి. పో. అనే కాథలిక్ పత్రిక ఇల్లా వ్రాస్తోంది.

సైనా హైకమాండు, జనరల్ మెకార్థర్, జనరల్ స్టిల్వెల్, లార్డు మౌంట్ బాటన్, వీరంతాకలసి మిత్రసైన్యాల సన్నిహిత వ్యూహాన్ని రచించాలి. సైనాకుమిత్రులు విమానాల్ని అధికంగా సలహరాలియ్యాలి. బ్రిటిషు అమెరికన్ విమానాలు కలసి జపానుపై బాంబులు కురిపించాలి. అట్లాంటికునుంచి సాధ్యమైనన్ని యుద్ధనావలను పసిఫికుకు బ్రిటను పంపించాలి. ఇక్కడి అమెరికా యుద్ధనౌకాదళం గూడా కలసి జపాను నౌకాదళాన్ని ఓడించాలి ఆగ్నేయ ఆసియా సేనానిగా మౌంటు బాటను నియామకము మిత్రవిజయ సాధనకొక మెట్టు.

స్టేటుకాన్సిలులో అడ్జర్నమెంటు తీర్మానం

ఢిల్లీ, ఆగస్టు 31:—

బెంగాలులో ఆహారపదార్థాల స్థితిని గురించి డాక్టరు ఎస్. సి. ముఖర్జీగారు చేసిన స్టేటుమెంటును పత్రికలలో ప్రకటించగూడదని ప్రభుత్వంవారు వుత్తరువుచేశారు. దీనినిగురించి భారత స్టేటుకౌన్సిలులో చర్చించేందుకు అడ్జర్నమెంటు తీర్మానమును వుపపాదిస్తానని పండిత కుంజ్రూగారు అధ్యక్షునకు తెలియజేశారు. దానినిగురించి చర్చించేందుకు తమ కేమీ ఆక్షేపణ లేదు. ప్రభుత్వంవారు చెప్పేందున దానిని వుపపాదించడానికి అధ్యక్షుడు అనుమతినిచ్చాడు. ఈవాళ సాయంకాలం నాలుగు గంటలకు స్టేటుకౌన్సిలులో దీనినిగురించి చర్చజరుగుతుంది.

డిఫెన్సుచట్టం రెండు మూడు క్లాజులు

ఫెడరలుకోర్టు నిర్ణయం

నిర్బంధాల విషయంలో బెంగాల్ ప్రభుత్వవిధానం-న్యాయమూర్తుల తీవ్ర విమర్శ

న్యూఢిల్లీ, ఆగస్టు 31:—

దేశరక్షణచట్టం 26 వ రూలు ననుసరించి ప్రభుత్వమువారు జరిపిన నిర్బంధ సక్రమమేనర్చుచు రాజప్రతినిధి గావించిన 14 వ ఆర్డినెన్సులోని మూడవ క్లాజు క్రమమైనదని నేటిదినం ఫెడరలుకోర్టు న్యాయమూర్తులుతాము విచారణజరిపిన అప్పీళ్లలో తీర్పుచెప్పిరి. రెండవక్లాజు క్రమమైనదా కాదా అను విషయమై నిర్ణయము గావింపవలసిన అవసరము లేదని కోర్టువారు అభిప్రాయపడిరి.

ఫెడరలుకోర్టులో దాఖలుచేయబడిన 17 అప్పీళ్లను న్యాయమూర్తులు త్రోసివైచిరి.

26 వ రూలు ననుసరించి వ్యక్తులను నిర్బంధించు విషయములో బెంగాలు ప్రభుత్వంవారు అనుసరించినట్టివిధానాన్ని న్యాయమూర్తులు వరదాచారి, జఫరుల్లాఖాన్‌గార్లు తీవ్రముగ విమర్శించిరి. చట్టనియమములు వ్యక్తిస్వాతంత్ర్య మాత్రమలను ప్రభుత్వమువా రేమాత్రము పాటించలేదనియు, గవర్నరుగారి శాసనధర్మలవిషయమై ఒకసారికూడ ఆలోచించి యుండలేదనియు న్యాయమూర్తులు అభిప్రాయం తెలిపిరి.

అప్పీలుకు అనుమతి

వ్యక్తులను నిర్బంధమునందుంచు విషయములో న్యాయమూర్తులు ప్రకటించిన అభిప్రాయము నిర్ణయము మిగుల ప్రాముఖ్యమైనదనియు కావున ఈ విషయమై సార్వభౌముడగు కొన్సిలుకు అప్పీలు జేసికొనుటకు అనుమతి ఇవ్వవలయుననియు బెంగాలు ప్రభుత్వం పక్షమున ఫెడరలు అడ్వకేటు జెనరలు సర్ మిత్తరుగారు కోరిరి. అప్పీలుకు పెడరలు కోర్టువారు అనుమతి ఇచ్చిరి.

వివరాలు

దేశరక్షణచట్టం 26 వ రూలు క్రమవిరుద్ధమైనది. ఫెడరలుకోర్టువా రొసగిన నిర్ణయమును పురస్కరించుకొని ప్రభుత్వమువారు అంతేవరకు ఈ రూలుననుసరించి తీసికొనిన చర్యలుసక్రమమైనవని స్థిరపరచునటకు రాజప్రతినిధి ఒక ఆర్డినెన్సును ప్రకటించిరి. ఈఆర్డినెన్సు క్రమమైనదికాదనియు, యిట్టి ఆర్డినెన్సును జారీచేయుటకు రాజప్రతినిధికి అధికారము లేదనియు, అందుచే 26 వ నిబంధన ననుసరించి నిర్బంధ మునందుంచబడినవారిని విడుదల చేయవలయునని కోరుచు హెబస్ కార్పసు పెటిషనులు పెక్కు రాష్ట్రాల హైకోర్టులలో దాఖలు చేయబడెను. ఇట్టి ఆర్డినెన్సు జారీచేయుటకు రాజప్రతినిధికి అధికారమున్నదని మద్రాసు, అలహాబాదు, లాహోరు హైకోర్టులు, రాజప్రతినిధికిట్టి అధికారంలేదని కలకత్తా హైకోర్టు నిర్ణయ మొసగెను.

ఈ నిర్ణయములపై ఫెడరలుకోర్టులో అప్పీళ్లు దాఖలు చేయబడెను. ఈ అప్పీళ్ల విచారణ సమష్టిగ జరుపు ఫెడరలు కోర్టువారు నిర్ణయించి ఆగస్టు 17 వ తేదీన విచారణప్రారంభించిరి. ఫెడరలుకోర్టు అడ్వకేటుజెనరలు, బెంగాలు, మద్రాసు, బొంబాయి, పంజాబు సంయుక్తరాష్ట్రముల అడ్వకేటుజెనరలలం ప్రభుత్వపక్షపు వాదములను సమర్థించిరి. నిర్బంధమునందున్నవారి పక్షమున సాధారణపు (అంతర్న్యాయవాది) జె. సి. గుప్త. బక్‌కల్ అలీ, జె. పి. ద్వివేది, బి. బి. టవాల్లి గార్లు వాదించిరి. ప్రభుత్వ న్యాయవాదులు ప్రత్యుత్తర మిచ్చిరి. ఈ విచారణ 28 వ తేదీతో ముగిసెను.

కొత్త రూపాయి నోట్లు

కలకత్తా, ఆగస్టు 31:—

రిజర్వు బ్యాంకివారి క్రింది ప్రకటన గావించుచున్నారు:—

ఇండియా ప్రభుత్వపు కొత్త రూపాయి నోట్లు త్వరలో వెలువడును. ఈ నోట్ల డిజైనులో ఎట్టి మార్పు వుండదు. కాని నోట్ల నెంబర్లు అక్షరాలు నల్లఇంకీలో గాక ఆకుపచ్చఇంకీలో ముద్రింపబడును. నెంబరు కడపట 'ఎ' అక్షరము ముద్రింపబడును.

జిన్నాగారి విజ్ఞప్తి-1000 రూపాయలు

బొంబాయి, ఆగస్టు 31:—

బెంగాలులో క్షామపీడితుల సహాయార్థం కలకత్తాలో ముస్లింకామర్సు ఛేంబరువారు ప్రత్యేకంగా వకనిధి యేర్పరిచారు. దేశంలో ముస్లిములందరున్ను యీ నిధికి ధనము నియ్యగోరుతూ ఎం. ఏ. జిన్నాగారొక ప్రకటన చేశారు. ఈ నిధికి జిన్నాగారు 1000 రూపాయల నిచ్చారు.

స్థానిక వార్తలు

నగరంలో వ్రేలుడులు - ఇద్దరికి గాయాలు

మదరాసు, ఆగస్టు 30:—

నిన్న సాయంకాలం రాయపేట వుడ్సు రోడువద్ద లాడుగోవిందదాసుగారి యింటికెదురుగ ఏదో వ్రేలివంగున యిరువురు గాయపడి రాయపేట ఆస్పత్రిలో చేర్చబడిరి. వారు మునుస్వామి అను 12 ప్రా॥ బాలుడు, ఏడుకుపులై అను 28 సం॥ కూలీ. బాలునికి కడుపులోను, కూలీకి కాలుమీద గాయములయ్యెను.

ఇంతోగంటకు 200 గజాల దూరంలో మెట్టమ ప్రేయిసింగుకాలేజివద్ద మరొకటి వ్రేలెను. కొని కెట్టుక్రిందనున్న రిక్షాకు తూట్లు పడెను.

వ్రేలుడికి కారణం తెలియదు ఏ. ఆర్. పి. వారు పోలీసువారు వెంటనే అచ్చోటికి పోయి తగు సహాయం చేసిరి. దర్యాప్తులు జరుగుచున్నవి.

మదరాసులో రేషనింగు

మదరాసులో రేషనుబియ్యం విక్రయించుటకు యేర్పాటు చేయబడిన 500 దుకాణాలలో పెక్కు దుకాణములందు 400 లకు లోపుగనే గృహస్తులు రిజిస్టరు చేసుకొనిరి. దుకాణదారులలో సగంమంది నిన్నను రేషనింగు ఆఫీసువద్దకువచ్చి వారం సప్లయి పెర్మిటులకొరకు వచ్చిరి. వారందరికి ఈవాళ సాయంకాలంలోగా పెర్మిటులు ఇవ్వబడును.

కచేరీలలోను కంపెనీలలోను ఏర్పడిన వస్తుసప్లయి సంస్థలనుగూడ చిల్లర దుకాణాలుగా నెంచి బియ్యం సప్లయి చేయుటకు ప్రభుత్వంవారు నిశ్చయించినందున పెక్కుమంది తమ రేషనుకార్డులను అట్టి సంస్థలకు మార్పవలసినదిగా కోరిరి. అట్టి మార్పులు అంగీకరించబడెను.

కీర్సనాయిలు రేషనింగు

సెప్టెంబరు ఒకటోతేదీనుంచి ఎలెక్ట్రిక్ దీపాలులేని ఇండ్లకు నెలకు రెండుసీసాల కీర్సనాయిలు ఇస్తారు. అదివరకు 2½ సీసాలు ఇచ్చేవారు. ఎలెక్ట్రిక్ దీపాలు ఉన్న ఇళ్లకు, గుడి నెలకు తగ్గించారు.

అడ్వకేటులకు సహాయం-సర్ సి. పి. విరాళం

మదరాసు హైకోర్టు అడ్వకేట్సుసంఘం వారికి సర్ సి. పి. రామస్వామయ్యరుగారు రూ. 85,000 చందా యిచ్చిరి. ఈ ద్రవ్యం ఒడ్డికి వేసిన నెలకు 100 వచ్చునని యు, వకీలు వృత్తిలోను తెలివితేటలుగల్గి దురదృష్టవశాత్తు ఆర్థికంగ వెనుకబడియున్న జూనియరు వకీళ్లకు గాని, బాగా గడించుకొంటూ ఉన్నవారికి గాని, జబ్బుచేతో యాంకోకారణంచేతో ఆర్థికదుస్థితియందున్న వృద్ధవకీళ్లకు గాని ఏడాది లేక రెండేండ్లకు మించకుండా యీ రూ. 100 నెలవారీగా యిస్తుండాలనియు కోరిరి. ఇట్టి ధర్మనిధులు ఇంగ్లాండులో గలవనియు, మన దేశంలోగూడ ఏర్పాటుచేయుట మంచిదనియు వారు సూచించిరి.

ఈవిషయం చర్చించుటకు మదరాసు అడ్వకేట్సు అసోసియేషనుసభ బుధవారజరుగును.

టి. వి. కళ్యాణసుందరం మొదల్యారు సన్మానం

తమిళ పండితులు, కార్మికనాయకులు నగు టి. వి. కళ్యాణసుందరం మొదల్యారు షష్టిపూర్తి ఉత్సవసందర్భమున వారికి మదరాసు కార్పొరేషను నిన్న సాయంకాలం సభచేసి సన్మానపత్రమర్పించిరి. కార్పొరేషను తీర్మానము ననుసరించి సన్మాన పత్రము అరవములో వ్రాయబడి వెండిపెట్టెలో అందజేయబడెను. మొదల్యారుగారు తమిళభాషకును, కార్మిక సంఘములకును చేసిన సేవ కొనియాడెను. ప్రాచీన విజ్ఞానమును ఆధునిక భావములతో సమ్మిళితమొనర్చిన ఆదర్శపురుషుడని సన్మానపత్రంలో వ్రాయబడెను.

ప్రకటన

కదిరిలో మా పత్రికలను వారి స్వంత బాధ్యతపై అమ్ముటకు ఎస్. మహమ్మద్ గౌస్ గారిని మా న్యూస్ వెండరుగా 1-9-1943 నేటినుండి నియమించినాము.

మేనేజరు, ఆంధ్రపత్రిక.

ప్రకటన

కడపలోయుండే నాయకంటి సుబ్బయ్యతో ప్రొద్దుటూరులోయుండే పగళా చిన్న వెంకటసుబ్బయ్య కొమారుడు సుబ్బరాయుడైన నేను చిత్రా మిల్లు S. C. 731 మలుపునుతీంచి కాంట్రాక్టులు చేసినట్లున్

బహిష్టు—మహారణంపట్లనైనా, నెలలుకరలక నానలనిపోయినబహిష్టు 'కుమారి' (రిజిష్టర్డు) స్వారంటీగా, చూచికొండా, వ్యర్థవిహారంగా ఋతుస్రావమును చేకూర్చును. పంతొమ్మిదోధాపికూడా పనిచేస్తుంది. రూ. 3/–, పోస్టేజి 12 అ. వేరు. మొండి వ్యాధులకు ప్రత్యేకమందు రు 5/–పి.పి.అ.12. వేరు.
Mrs. P. DEVEE, F. D. S., (M.A.)
Tollygunge, Calcutta.
స్టాకిస్టు:—న్యూరీ & సన్, 93 వైనాలజార్ రోడ్, మద్రాసు.

రెడ్డి అండ్ కో, (రిజిష్టరు)వారి
కుష్టు - సుఖ - చర్మ బొల్లి -
ఔషధములు ఏల ప్రశస్తమైనవి? 22 సంవత్సరముల అనుభవముండుటచే, ఇట్టి దీర్ఘవ్యాధులకు పెట్టబోయిన చికిత్స కనిపెట్టి, జీవితకాలపు రోగులను ఆరోగ్యవంతులుగా చేయుటచే.
వివరములకు:— రెడ్డి అండ్ కో, (రిజిష్టర్డు) గోపాలపురము, (తణుకు) తణుకు, తూ॥గో॥

ఉచితము
మా రేడియం న్యూగోల్డు, ఆభరణాలను అమ్మి నెలకు రు 800/–లు సంపాదించుకొనండి. ఇది గీటురాతిపై అసలుబంగారంవలె నుండి, తీగగాను, రేకుగాను చేయవచ్చును. 6 తులం రేడియంగోల్డు ఒక జత ఫ్యాన్సీగాజులు, ఒక జత చెవిపోగులు, రెండు గ్రోత్త ఉంగరాలు కాంపిలుగా పంపబడును. క్యాటలాగు, పూర్తివివరాలు ఉచితము. 2(2-111)
NEW GOLD WORKS Ltd.,
P. B. 240, Lahore.

Allenburys
Glycerine & Black Currant PASTILLES

మీ గొంతుకకు
అలెంబరీస్ పాస్టిలెస్
వాడుడు.
P3. 1. 37

ఆంధ్ర ఆయుర్వేద ఫార్మసీ, లిమిటెడ్.,
డా॥ ఆచంట లక్ష్మిపతి, బి.ఎ.ఎం.బి.బి.ఎం; భిషగ్రత్నగారిచే స్థాపింపబడినది.
శాస్త్రీయమైన ఔషధములకు పుట్టినిల్లు. మా చ్యవనప్రాశ, సిద్ధమకరధ్వజము, వసంతకుసుమాకరములను వాడిచూడుడు. నలుబద్ధమునకు, మాధాన్యకాదిలేహ్యం చాలమంచిది.
మేనేజరు, 48 హారిస్ రోడ్డు, మద్రాసు.
ప్రస్తుతము, సర్కసు మైదానము, నం. 2 గవర్నరుపేట, బెజవాడ.

మరాటీ కటింగ్ సర్కస్ ఫోనియము
పని, ఆటలవల్ల నీరసిస్తున్న సత్తువను పునరుజ్జీవింప జేయగలదు.
మిగత వివరములకు మెయిల్ ఆర్డరులకు దిగువ అడ్రసుకు వ్రాయుడు.
వరసూస్ మాన్యుఫాక్చరింగ్ కంపెనీ
హెడ్డాఫీస్, సేలం.
MNGK-II TG

కలబందగడ్డ, దేవదారు ఆకు

మదనపల్లి తాలూకాప్రజలకు ఆహారమైనది

రైతులకు అప్పుల నిచ్చుటకు ప్రభుత్వం ఏర్పాటులు

(మా విలేఖరులవద్దనుండి)

మదనపల్లి, ఆగస్టు 29:—

మదనపల్లి తా॥ పల్లెటూళ్లలో ఆహారధాన్యం లభించక ప్రజలు చాల ఇబ్బంది పడుచూ ఉన్నట్లు వార్తలు వస్తూ ఉన్నవి. కొంతమంది బీదలు కలబందగడ్డలను తెచ్చి ఉడికించుకొని తింటూ ఉన్నారు. మరికొందరు దేవదారుఆకును వండుకొని తింటూ ఉన్నారు. ఇవి తినుటచే కొందరు అతిసారమునకు (భేదులు) గురి అవుతూ ఉన్నారని తెలియుచున్నది. ధాన్యం ఒకచేట కొన్ని స్థలాలలో దొరికినా కొనుక్కొన లేనంతటి దుస్థితిలో కొంద రున్నారు. ఈ ప్రాంతంలో వర్షం బొత్తిగా లేదు. మెరకపంటలు పూర్తిగ ఎండిపోవుచున్నవి. పల్లపుభూములకు చాలినన్ని జలాధారాలు లేవు. ఎక్కడచూచినను తెమెదేవత తాండవిస్తూ ఉన్నట్లున్నది. నేద్యమునకు పసువులు కరవైపోయినవి. పాడిపశువులు చాలినన్ని లేక పట్టణవాసులకు పాలు పెరుగు సెయ్యవాడుకకు కొలవలసినంత లభించుటలేదు.

జిల్లాకలెక్టరు క్యాంపు-విచారణ

జిల్లాకలెక్టరు నిన్నటినుంచీ క్యాంపుచేసియున్నారు. పల్లెలనుండి ఆహారధాన్యములు లభించుట లేదని తెలియజేయుటకై చెప్పిన మహజరులను విచారించి. ఫిర్కాలలో త్వరలోనే ఆహారధాన్యపు డిపోలను స్థాపించి వాని ద్వారా ధాన్యము పల్లెలవారికి అమ్మునట్లు ఏర్పాటు చేయుచున్నామని కలెక్టరుగారు చెప్పిరి. పల్లెలలో ఆహారధాన్యము ఎచ్చటెచ్చట అధికముగ ఉన్నదో తెలిసికొని ధాన్యములేని స్థలాలకు ఆ ధాన్యాన్ని రవాణాచేయుటకు ఏర్పాటులు చేయుచున్నామని కూడ చెప్పిరి.

బియ్యమునకై సోదాలు

మదనపల్లిపట్టణములో తహసీల్దారుగారి యాజమాన్యాన కొన్నియిండ్లు సోదాచేయబడి, బియ్యంనూటలను కొన్నింటిని అధికారులు స్వాధీనము చేసికొనియున్నారు. ప్రభుత్వమువారు చెలరు నిర్ధారణచేయుటకు వీనిని అమ్మకూడదని వారికి ఉత్తర్వు చేసియున్నారు. ఈ విషయములో వ్యాపారస్థుల సంఘ కార్యదర్శియైన బుచ్చప్ప శెట్టిగారు జిల్లాకలెక్టరుగారితో సంప్రదించి ఉత్పత్తి యగు చోట సరియైన చెలరను ఏర్పాటుచేసినచో కొనితెచ్చు వ్యాపారస్థులకు సుతరాము నందునని చెప్పిరి. అందుపై కలెక్టరుగారు విచారింతుమని చెప్పినట్లు తెలియుచున్నది.

బియ్యం అమ్మకం

పట్టణములో బియ్యం అమ్మకము కోఆపరేటివ్ స్టోర్సువారు జరిపిస్తూ ఉన్నారు. పట్టణాన్ని నాలుగుడివిజనులుగ విభజించి డివిజను కొకడిపోను పెట్టియున్నారు. కుటుంబములకు ఒక్కొక్కటికి ఒక గుర్తింపు కార్డును ఇచ్చియున్నారు. ప్రతి కుటుంబానికి 0-8-0 బియ్యం రోజూ యిస్తున్నారు. ఈ ప్రకారం రోజు 1 కి పని నూటలప్రకారము ప్రతిడిపోకద్వారా అమ్ముచున్నారు. పల్లెలవారికి మాత్రం తాలూకా ఆఫీసుకద్దరోజుకు 20 మూటలప్రకారము అమ్ముతున్నారు. త్వరలోనే రేషనింగ్ ఏర్పాట్లు జరుగునని తెలియుచున్నది. కిరసనాయిలుకు చాలాయిబ్బందిగా ఉన్నది దీనికికూడా రేషనింగు వచ్చునని తెలియుచున్నది.

పనాయిలుండి కొంచెమాత్రి పజ్జలకోసం వచ్చియున్నది. రేటు 1 కి 0-5-3 ప్రకారం అమ్ముచున్నారు.

రైతులకు అప్పులు

మదనపల్లి తాలూకాలో ప్రభుత్వంవారు రు 20,000 లు రైతులకు ఎరువు, విత్తనములు నేద్యపుపనిముట్లకు అప్పులు ఇచ్చునట్లు శాంక్షన్ చేసియున్నారు. ఒకొక్క రైతుకు స్వంతపూచీపై రు 50 లు మించక అప్పు యివ్వబడును. రైతు కనీసము ఒక రూపాయి శిస్తుకట్టినచో పట్టాదారుగ ఉండవలెను. ఈ అప్పులు వ్యవసాయశాఖ డిమాన్స్ట్రేటరుగారిద్వారా తీసికొనవచ్చును. ఈ వలకు ఈవిధముగ రు 13,000 లు అప్పులు ఇయబడెనని తెలియుచున్నది.

తిరుపతిలో బియ్యమునకు ఇబ్బంది

ఆగస్టు 28:— నిన్నటిదినము మాత్రము తిరుపతి కో-ఆపరేటివ్ స్టోర్సువారు బీదలకుగాను సుమారు 80 మూటలకుపై బియ్యము అమ్మిరి. తిరుమలలో బియ్యము దొరుకుట కష్టముగా యున్నది. యాత్రికులు చాల కష్టపడుచున్నారు. దేవస్థానకమిటినర్ ఈ విషయమై తగు చర్య తీసుకొనుచున్నారని తెలియుచున్నది.

భర్తయుండగా భార్యకు పునర్వివాహం

అత్తమామలవై భార్యవై భర్త కేసు

(మా విలేఖరుల వద్దనుండి)

వెనుకొండ, ఆగస్టు 28:—

ఈ తాలూకా పెడపల్లి గ్రామవాస్తవ్యుడును వర్తకులును అగు అన్నాగోవిందయ్య తన కుమార్తె వెంకటసుబ్బమ్మ అనుబాలెను 1934 వ సంవత్సరం డిసెంబరు నెలలో బి. బి. సుప్తా అనునతనికిచ్చి వివాహము గావించెను. పుట్టింటినుండి తన భార్యను తీసికొని పోవుటకు భర్త గావించిన ప్రయత్నములన్నియు విఫలమైనవి. సుప్తా మిలిటరీలో చేరెను. మిలిటరీలో చేరిన కొన్ని దినములకు తన భార్యయగు వెంకటసుబ్బమ్మను ఆమె తలిదండ్రులు సుగురు పెద్ద సుబ్బయ్య అనునతనికిచ్చి వివాహము జరిపిరనియు, ఒకబిడ్డకూడా పుట్టెనదనియు ఆరోపించుచు తనభార్యను అత్తమామలను భార్యయొక్క రెండవభర్తనుకతిపి సెక్షను 494 ఐ. పి. సి. క్రింద ఈయూరి జూనియరు మేజస్ట్రేటు గారి కోర్టులో సుప్తాగారు కేసుదాఖలుచేసినారు. పైకేసు నేటివరకు విచారణ ప్రారంభమైనది. కంప్లేయింట్ తరుపున శ్రీ బి. సుబ్బారావుగారును, 1 వ ముద్దాయి పరముగా శ్రీ జి. జానకిరామశర్మగారును వాదించుచున్నారు.

వెనుకొండ గగనమహాలు కేసు-ఒక సవరణ

వెనుకొండ, ఆగస్టు 28:—

పైకేసులో సబుకలెక్టరుగారు 20-వ తేదిన విచారణనుగింపి ఛార్జీలను నిర్ణయించి ముద్దాయిలను సెమన్సుకు కమిట్ చేసినట్లు 26-వ తేది ఆంధ్రపత్రికలో పొరపాటుగా ప్రకటింపబడెను. 20-వ తేదిన ముద్దాయిలపై ఛార్జీలుమాత్రము ఫ్రేం చేయబడెను. నేటిదినము ముద్దాయిలను సెమన్సుకు కమిటుచేయుచు సబుకలెక్టరుగారు ఉత్తరువులు నిచ్చిరి.

అప్పీలులో బాలుని శిక్షతగ్గింపు కేసు

కడప, ఆగస్టు 27:—

జమ్మలమడుగు సబ్ డివిజనలో మేజస్ట్రీటుగారు, చెన్నరాజు పిల్లలచట్టము క్రింద నేరస్థుడుగా భావించి, యస్. వంకట సుబ్బయ్యను 15 సంవత్సరముల బాలుడు వెంకట్ పట్టి పైకు స్కూలులు పంపుటకు ఆ బాలునిపై లేబడిన కేసులో తీర్పు చెప్పిరి. కాని అపీలులో కడప సెషన్సు జడ్జి శ్రీ అనంతరామయ్యగారు ఈ తీర్పు రద్దుచేయుచు ఆ పిల్లవాని తండ్రి ఇద్దరి జామీన్ దారులతో రు 250/– లకు జామీను ఇచ్చుచు ఆ పిల్లవానితండ్రి వానిని స్వాధీనములో యుంచుకొన వచ్చునని ఉత్తరువు చేసిరి.

ఈ పిల్లవాడు చట్టవిరుద్ధమైన కరపత్రములను ప్రజలకు పంచిపెట్టు చుండెనను నేరముపై ఇండియా రక్షణ చట్టము క్రింద అరెస్టు చేయబడెను.

తిమ్మనచర్లలో ఆహారసమస్య

తిమ్మనచర్ల, ఆగస్టు 28:—

తిమ్మనచర్లలో ఆహారసమస్య పరిష్కరించి బీదలకు గోధుమపిండి ఏర్పరచుటకు పురప్రముఖులు కలసి ఒక ఆహారసంఘాన్ని స్థాపించిరి. దీనికి ఈ క్రిందివారు కార్యనిర్వాహకులుగ ఎన్నుకోబడిరి.

ఖాన్ సాహెబు యం. అబ్దుల్ రహిమాన్ సాహెబుగారు అధ్యక్షులుగను, ఎ. బప్పగారు ఉపాధ్యక్షులుగను, రావి బి. ఆర్. గంగాధరం రు కార్యదర్శిగను, జనాబు లతీఫ్ సాహెబు డి. డి. బసిరెడ్డిగారు డాక్టరు వెంకటేశ్వర్లుగారు సహాయ కార్యదర్శులుగను టి. శ్రీనివాసరావుగారు కోశాధిపతిగను పోలా బాలసుబ్బయ్య జి. ఆర్. లింగంగారు సిద్ధేశ్వరశర్మగారు జి. పేరభద్రప్పగార్లు సభ్యులుగను ఎన్నికబడిరి.

తిరుపత్తునిలో ఆహారపదార్థములకు ఇబ్బంది

తిరుపత్తూరు, ఆగస్టు 29:—

ఇంతవరకు తిరుపత్తూరు తాలూకాలో వర్షము బొత్తిగా పడనందున పుంజపంటలు లోపించి పజ్జ, కొర్ర, రాగి, పేరుపెగ పైరులు యండి నాశనమైపోయినవి. పరిస్థితి నూనె ప్రతిబంధకములు కలిగి రైతులు అల్లాడిపోవుచున్నారు.

తిరుపత్తూరు బజారులో కాగితములకు, కిరోసిన్ నూనెకు, చక్కెరకు, బియ్యము, గోధుమలు వగైరా ధాన్యములకు ఇబ్బందిగ యున్నది.

చిత్తూరు డిస్ట్రిక్టుకో-ఆపరేటివు హోల్సేల్ సొసైటివారు గోధుమపిండి, మైదాపిండి, బియ్యము వగైరా సామగ్రులను విరివిగా తెప్పించి యూరియం దుకాణాలు స్థాపించియున్నారు గాని, జిల్లా రేషనింగు అధికారులు వెలకు నిర్ణయించి సరాలాలను అమ్మకమునకు పరకులకు విక్రయించేయనందున చాల యిబ్బంది యగుచున్నది.

సంపాదక లేఖ:

కడప కర్నూలు కాలువకు నీరు

ప్రభుత్వ ధర్మము

ఆంధ్రపత్రికా సంపాదకులకు

ఆర్యా!

కడప కర్నూలు కాలువలో నీరులేనందున ఈ తాలూకాలో కాలవ ఆధారముగా యుండు భూములలో పెట్టబడిన నాట్లు, పైరులు యెండిపోవుచున్నవి. తుంగభద్రాదరిలో నీరు విస్తారముగా యున్నను, పి. డబుల్యు శాఖ అధికారులు కాలవలనింత నీరు ఈ కాలువకు ఏ కారణముచేత నో బదులకున్నారు. నీరంతయు వదిలోపోవుచున్నది. ఈ తాలూకాలో మూడుభాగముల భూములన్నియు ఈ కాలువ ఆధారముగా ఫలింపవలసియున్నది. తినుటకు ధాన్యములేక ఈ తాలూకా ప్రజలు ఇప్పుడే చాల కష్టపడుచున్నారు. ఈ కాలువలో నీరు విడువనియెడల పైరులు రాబోవు సంవత్సరము బొత్తిగా ఫలింపక తప్పక యేమగుదలుగును. ఇంతవఱకును వర్షములూడి ఈ జిల్లాలో రాలేదు. జొన్న మొదలగు పైరులు ఇంకా పెట్టలేదు. కాబట్టి ప్రభుత్వమువారు ఈ విషయమును గ్రహించి ఈ కాలువకు త్వరలో నీరువచ్చునట్లు ఏర్పాటు చేయనిచో పరిస్థితులు అతిత్వరితముగా విషమించును.

ఒక పౌరుడు.

గన్నవరము తాలూకా ప్రథమ మహిళాసభ

తేలప్రోలు, ఆగస్టు 28:—

ఈ నెల 26 వ తేదీన తేలప్రోలు గ్రామములో రాష్ట్రమహిళాఅర్థనైజరు శ్రీమతి మానికొండ సూర్యావతిగారి అధ్యక్షతన గన్నవరము తాలూకా ప్రథమ మహిళాసభ జరిగెను. సమావేశమునకు ప్రేక్షకులు 600 మంది మహిళలు వచ్చిరి. శ్రీమతి సూర్యావతి తన అధ్యక్షోపన్యాసములో మహిళా సంఘముల ఆవశ్యకతను గురించియు, ముఖ్యముగా స్త్రీల యిబ్బందులను గురించి ఉద్ఘాటించిరి. పోలియటు వైద్యస్త్రీలోపాలకు జోహారులు, శిశుపోషణ, ఆహార సమస్య, వారసత్వపు హక్కులు మొదలైన సమస్యలకు సూచి తీర్మానముల మీద చర్చలు జరిగి ఏకగ్రీవముగా ఆమోదించబడినాయి.

సాయంకాలము వంద మంది మహిళలు 'మహిళా సంఘమునకు జై', 'సాయకులను గెలిపించుట్టాలి' మొదలగు నినాదములతో ఊరేగింపు జరిపిరి. తరువాత రాత్రి జరిగిన రంగసభ శ్రీమతి సూర్యావతిగారి అధ్యక్షతన జరిగింది.

తాలూకా సంఘమునకు శ్రీమతి కోగంటి శాంతమ్మగారు అధ్యక్షురాలుగాను శ్రీమతి ప్రజ్ఞా సరస్వతి కార్యదర్శిగాను మరి పదుగురు కార్యవర్గ సభ్యులుగాను ఎన్నికాబడిరి.

వైశ్యయువజనసంఘోద్యోగుల మహాసభ

తెనాలి, ఆగస్టు 25:—

శ్రీ కన్యకాపరమేశ్వరి సత్రంలో శ్రీ కామిశెట్టి రామయ్యశ్రేష్ఠిగారి అధ్యక్షతను వైశ్యయువజన సంఘోద్యోగుల మహాసభ జయప్రదముగా జరిగినది. శ్రీమతి కె. తులసీబాయిగారు జాతీయగీతములు పాడిరి. యం. వెంకటరాఘవులు శెట్టిగారు మహాసభను ప్రారంభించిరి.

యువజనసంఘాలు పంచవర్ష ప్రణాళికను అమలులో పెట్టవలెననియు, ఆర్యవైశ్య సంఘములలో నున్న విశాంతులు వివాహములు గావించుటకు ప్రతిగ్రామములోను కళ్యాణ మండపములు స్థాపింపవలెననియు, ప్రస్తుత పరిస్థితులలో ఆహారసమస్య విపరీతముగా నున్నది గాన ప్రతిగ్రామములోను పౌరాకిడిపోలు స్థాపింపవలెననియు తీర్మానములు జరిపించిరి.

పురంజీవి జాతీయస్మారక వైద్యభవనము

పిల్లమేడు, ఆగస్టు 26:—

ఈ దినము కొప్పరం గ్రామములో శ్రీ కోలా శ్రీనివాసులుశెట్టిగారి పుత్రిక శ్రీమతి శేషురాజైన జయమ్మగారి జ్ఞాపకార్థముగా "చిరంజీవి జయమ్మ స్మారక వైద్యభవనము"ను చిత్తూరు జిల్లా బోర్డు అధ్యక్షులైన రావుబహదూరు శ్రీ వి. రఘునాథరెడ్డిగారు బహిరంగసభలో ప్రారంభించిరి. సమావేశమునకు దివాన్ బహదూరు యం. రామకృష్ణారెడ్డిగారు అధ్యక్షులై వహించిరి

క్షత్రియవిద్యార్థి సంఘస్థాపన

విజయనగరం, ఆగస్టు 27:—

శ్రీ కె. సూర్యనారాయణగారి అధ్యక్షతను ఈ నెల 24 వ తేదీన క్షత్రియ విద్యార్థి సంఘము స్థాపించబడెను. తేనీరువింగు జరిగినపిదప శ్రీ సి. యం. గ్రామోఫోనుగారు క్షత్రియ విద్యార్థిసంఘమునకు ప్రోత్సాహము చేసిరి.

మదరాసు రేడియో

(1-9-1943 బుధవారం)

(వి. యు. యం. 211 మీ) ఉ. 7-40 రికార్డులు, 8-30 నుండి 9-0 యస్. కళ్యాణి (వీణ)

మ. 1-0 యస్. ఏ. కళ్యాణి (వీణ) 1-40 రికార్డులు. 2-5 మురళి. 2-10 యస్. ఆర్. వెంకటేశన్. 2-30 హైకోర్టు న్యాయప్రచారం. 3-0 నుండి 3-30 రికార్డులు.

సా. 4-30 స్త్రీలకై ఆంగ్లమునప్రచారం. 5-0 రికార్డులు. 5-30 బి. కృష్ణస్వామిపిళ్లై (నాగస్వరం), 6-15 రికార్డులు, 7-0 యుద్ధసహాయయత్నం (తమిళప్రసంగం), 7-10 బి. కృష్ణస్వామిపిళ్లై (నాగస్వరం), 8-45 "రాక్షసం" కే. కుటుంబరావుగారిచే తెలుగులో నాటకం. 9-0 రికార్డులు. 10-0 నుండి 10-30 యం. కల్పగం.

(60.98 మీ) ఉ. 7-40 తెలుగువార్తలు. 7-50 రికార్డులు. 8-0 నుండి 9-0 మదరాసు 1 లో వలె.

(41.27 మీ) మ. 1-0 నుండి 2-0; 2-10 నుండి 3-30 మదరాసు 1 లో వలె. 2-5 తెలుగులో వార్తలు.

(48.73 మీ.) సా. 4-30 నుండి 5-30; 6-30 నుండి 7-0 మదరాసు 1 లో వలె. 7-0 రికార్డులు. 7-10 గ్రామీయులకై తెలుగులో ప్రసారం. 7-45 నుండి 9-20 మదరాసు 1 లో వలె.

(60.98 మీ) రాత్రి. 9-30 రికార్డులు. 10-0 నుండి 10-30 మదరాసు 1 లో వలె.

మదరాసు ధరలు

వేరుసెనగ

మద్రాసు, ఆగస్టు 31:—

(531 పౌ॥ బా॥ 1-కి ఎక్సు కోస్టాగిడ్డంగులు)

గ్రోత్తరకం మెషిప్పు	ఆక్షికురకం	
,, ,, ,,	84-0-0	86-6-0
,, బలారుధర ,,	90-0-0	92-0-0
వేరుసెనగనూనె (ఇంగ్లీషు కొండి 500 పౌనులు గలది 1-కి చెక్కురకం		160-0-0
ఎక్స్ పెల్లర్	164-0-0	165-0-0
టెంకాయనూనె 88 పౌనులు గల డబ్బా 1-కి		15-10-9
ఆముదము (మిల్ డిలివరీ) ఎక్సు పెల్లరు పర్ ఇంగ్లీషు కొండి 500 పౌనులు గలది 1-వరకం		190-0-0
వక్కర		
కొప్పరు	48-15-8	46-5-9

బంగారు వెండి ధరలు

చెన్నపురి, ఆగస్టు 31:— 1-0 గం,

పవరను 1-కి	(బోరు ధర)	51-8-0
పవరను 1-కి	(చిల్లర ధర)	51-12-0
పెట్లా బంగారు	(తులం)	71-0-0
గోల్డు మూసా తులము 1-కి		70-8-0
సీమవెండి తులము 100-కి (రెడి)		110-8-0
వెండి తులం 1-కి		1-1-9

లోహపు మార్కెటు

మదరాసు, ఆగస్టు 31:—

ఇనుముకమ్మిచీలలు 1 "నుండి 2" పౌను 1 కి రూ 2-0-0, డిటో 3 "నుండి 6 పౌను 1 కి రూ 1-12-0.

ఇనుముచట్టం చీలలు 20, 5-8-0 18, 6-0-0 16 బి. డబ్ల్యూ. జి. పౌను 1 కి 5-8-0.

ఇనుము కొయ్య మరచీలలు పిలింగు 1 కి రూ 6-0-0.

చేతిపంపులు నెం. 2. రూ 28-0-0

గొట్టనూతులపంపులు $1\frac{1}{4}$" $1\frac{1}{2}$" రూ 12-0-0

కుళాయిల ఇత్తడిమూతులు $\frac{1}{2}$" రూ 2-8-0 $\frac{3}{4}$" రూ 3-8-0.

ఉక్కు చదరపు లేకులు హాండ్రెడ్ వెయిటు రూ 70-0-0

ఎం. ఎస్. రౌండు లేకులు $\frac{1}{4}$" రూ 45. 3/8" రూ 40. $\frac{1}{2}$" రూ 40.

ఉక్కు లేకులు 4" × 2" × 2" 13 లేకుల కట్ట రూ 60 నుండి 72.

మలాము లేకు 26 బి. 100 డబ్ల్యు. జి. 24 బి. 80 డబ్ల్యు. జి. 22 బి. డబ్ల్యు. జి. రూ 80.

మలాము తీగెలు 16 నుండి 20 బి. డబ్ల్యు. జి. హాండ్రెడ్ వెయిటు రూ 250 నుండి 450.

యం. యస్. అడ్డగడియలు మరలు $\frac{1}{2}$" 3/8" $\frac{1}{2}$" రూ 8. రూ 1. రూ 1.

ఇత్తడి నుంచిపిన్నీలు $\frac{1}{4}$" నుండి 1" రూ 3-12-0 యల్. బి.

నుంచిపిన్నీలు $\frac{1}{4}$" నుండి 1" పౌను 1 కి రూ 4-8-0.

తీగెలు 3/16" నుండి $\frac{1}{4}$" రూ 180 నుండి 150.

చిత్తూరు మునిసిపల్ వుద్యోగులకు కరువుబత్తెం

చిత్తూరు, ఆగస్టు 27:—

నిన్నటి పాలకవర్గసమావేశములో రావు సాహెబు శ్రీ జి. సరప్పనాయుడుగారి యాజమాన్యమునకింద చిత్తూరు మునిసిపల్ సంఘమువారు సమావేశమై మునిసిపల్ ఉద్యోగస్థుల కిచ్చుటకు డి. ఏ. ప్రకారము కరవుబత్యములు నిచ్చునట్లు తీర్మానించిరి.


ART in Industry
EXHIBITION
1944

చతుర్థ అఖిలభారత పరిశ్రమలో కళా ప్రదర్శన 1944 జనవరి మాసంలో కలకత్తాలో జరుగుతుంది. చిత్రకారులందరూ ఎంట్రీలు (చిత్రములను) పంపగోరుచున్నాము అనేక విభాగముల ప్రత్యేక వివరాలను తెలిపే ప్రాస్పెక్టసు ఏ బర్మాషెల్ ఆఫీసులో అడిగినా ఇస్తారు. ప్రదర్శనలోని విభాగాలు ఎంతో విపులంగా విలక్షణంగా ఉంటవి. చిత్రకారులకు, పరిశ్రమ సంబంధమయిన చిత్రాలు గీసేవారికి. వ్యాపారసంబంధపు ఫోటోగ్రాఫర్లకు, ఫిలింసినారియోలు (కథలు) వ్రాసేవారికి. లోహగవు శిల్పులందరికీ రచించేవారికి కావలసినంత అవకాశం లభిస్తుంది.

బహుమతి ధనం, రు. 750 ల బహుమానాలు రెండు (శ్రేష్ఠమైన చిత్రాలకు). ఒక్కొక్కరికి రు. 1000 ల చొప్పున నలుగురు విద్యార్థులకు ఉపకార వేతనాలు చేరి రు. 20,000 కు మించుతుంది. ఇండియాలో ఇంతవరకెన్నడూ ఇచ్చబడని ఇంత పెద్ద మొత్తపు బహుమతి ధనాన్ని కేంద్ర, రాష్ట్రీయ, సంస్థాన ప్రభుత్వాలు, ప్రముఖ పరిశ్రమదారులు, ప్రఖ్యాత పౌరులు వితరణ చేశారు.

ఎంట్రీలు 1943 డిసెంబరు 1 తేదీనాటికి కలకత్తాలోని

"ఆర్ట్ ఇన్ ఇండస్ట్రీ" ఎగ్జిబిషన్
హాంగ్‌కాంగ్ హౌస్, కలకత్తాకు చేరాలి
B.S.G.K.—112 TG.

గర్భాశయవ్యాధులకు
సేవంతి
పేరుపొందినరసాయనము
ఏజెంట్లు
తటవర్తి వెంకటరత్నం బ్రదర్స్, భీమవరం.



the eyes and ears of the Navy...

VISUAL SIGNALLING...another message flashes from the *Ordinary Signalman's* lamp on the bridge of the warship escorting the convoy, a message vital to merchant ships, advising them to alter course or perhaps a warning of the approach of enemy aircraft. Whether he uses hand flags, lamp or a hoist of flags, accuracy and speed are the qualities which count most. His is a job requiring ..... *intelligence*

WIRELESS TELEGRAPHY...in the wireless office the *Ordinary Telegraphist* is intent—listening to the message being received through his headphones, some important information about an enemy submarine, the crew of a torpedoed ship or enemy warships. When off duty he must maintain the efficiency of his telegraph set and effect running repairs. His job too is one requiring ..... *intelligence*

RADIO MECHANIC...constantly supervises the intricate equipment of wireless telegraph sets and radio instruments and undertakes difficult repair work. He has an advanced technical and practical knowledge of all branches of Radio Engineering including radio theory, magnetism and electricity. His job requires a high standard of ..... *intelligence*

HAVE YOU INTELLIGENCE? If you have passed Matriculation or an equivalent examination, you can join the Royal Indian Navy either as an *Ordinary Signalman* or an *Ordinary Telegraphist* on Rs. 60/- per month. If you also possess a diploma in Radio Engineering, you can join as a *Radio Mechanic* starting on Rs. 90/- per month. Food, accommodation and uniform are free. There are also additional allowances. For further particulars and examination for entry into the Communications or other branches of the Royal Indian Navy apply to the nearest Technical Recruiting Office.

BANGALORE : Cornwallis Barracks, Trinity Road.
BEZWADA : "Sohrab Manor", Bunder Road.
COIMBATORE : Trichy Road.
MADRAS : Pudupet Lines, Mount Road P.O.
TRICHINOPOLY : Madura Road.
TRIVANDRUM : Bharat Building, Railway Station Road.
INDIA'S NAVY

రాయలసీమలో క్షామము

నివారణకై ప్రభుత్వము చేయుచున్న కృషి

శ్రీ. నరసింహదేవర సత్యనారాయణగారు

రాయలసీమ మండలములలోని యొక్కడను యింతవరకు వ్యవసాయమునకు తగినంత వర్షము పడియుండలేదు. అక్కడక్కడ పడిన చినుకులకు మొంగారుపైరువేసినను తరువాత వర్షములేక మొక్కలు ఎండిపోవుచున్నవి. చెరువులలో నీళ్లులేవు. ఇంతవరకు ఏరులకుగాని, వెన్నవరికిగాని నీళ్లు వచ్చియుండలేదు. నూతులు యెండిపోవుచున్నవి. వారం పదిదినములలో యేమైన వర్షము పడిన కొంత సత్యగుదుకు నేమోగాని లేనిచో మొంగారు పైరుకూడా పూర్తిగ చెడిపోయే స్థితిపట్టినది. క్షామమింకను కీడు ముకట్టుకొని కూర్చునేటట్లుగ నున్నదేగాని యింతలో వదులునదిగా లేదు. బళ్లారిజిల్లాలో లక్షలకొలది యెకరముల భూమి వర్షములేక దున్ని వదలివేయబడినది. ఈ భూమియంతయు పత్తిపండే నల్లమట్టినేల. చెట్టూచేమ, గట్టూపుట్టా యొక్కడను కంటి చూపుమేరకు కనపడదు. నిమ్నోన్నతములతోగూడిన నల్లమట్టి నేలావృతమైయుండును. బాగులుతీర్చి రైతులు పరిశుభ్రముగా నేల నంతయు రైతులు దున్ని యాంచిరి వరుణదేవుడుమాత్రము యించకను కరుణించియుండలేదు. అనంతపురం కర్నూలుజిల్లాలలో నల్లమట్టినేల కొంతయున్నది. విస్తారము యర్రచెక్కనేల. ఈతచెట్లే మహావృక్షములు. భూమి బహుభాగము రైతులు దున్ని పెట్టియుంచిరి. బళ్లారి మండలము కంటె అనంతపురము కర్నూలు మండలములలో కొద్దిపాటి వర్షము జూనునెలలో పడియుండుటచే ముంగారుపంట జొన్న, పత్తి, వేరుశనగ, చోడి, వరగ మొక్కల లేచినవి. పిదప వర్షములేక మాడిపోవుచున్నది. ఇట్టి పరిస్థితులే యీ మెట్టజిల్లాలలో అంతటను కాన బడుచున్నవి. సిద్ధమునకు నీళ్లులేవు కదా తాగేటందుకు కూడా నీళ్లు బహు ప్రయాసపడినగాని దొరకుటలేదు. ఉగోటలు యెండిపోవుచున్నవి.

క్షామ కేంద్రాలు

రెండు సంవత్సరములాదిగా యీ ప్రాంతి పరిస్థితు లిట్లుండుటచే ప్రభుత్వమువారు గత సంవత్సరమే బళ్లారి, అనంతపురము, కర్నూలు, మండలములలో ప్రజల దుస్థితి పరిశీలించి క్షామనివారణ కేంద్రములను స్థాపించి ప్రజలకు పనిచూపించి కూలిచ్చి పోషించుచున్నారు.

బళ్లారిజిల్లా యిదివరకనేకసారులు క్షామదేవతకు నిలయమగుటచే యిక్కడి ప్రభుత్వోద్యోగులు, ప్రజలు క్షామపరిస్థితులకలవాటుపడినవారగుటచే వెంటనే క్షామనివారణ కేంద్రములు నేర్పాటుచేసిరి. దినదినము యీ కేంద్రములకు క్షామ పీడితులు తండోపతండములుగ చేరుచుండుటచే క్యాంపులసంఖ్య పెగిపోయి నేడు 30 క్యాంపులలో దాదాపు రెండు లక్షలమంది చేరినారు.

అనంతపురం జిల్లాలో మొదట ఆంతగ క్షామబాధ లేకపోయినను యీ నాలుగు చినుకు కూడ పడకపుటచే క్యాంపులలో క్షామపీడితులసంఖ్య అనుదినము పెరిగిపోవుచున్నది. నేడు క్యాంపుల సంఖ్య యీ మండలములలో కూడ 19 నుంచి 27 వృద్ధియైనది. ఈ పరిస్థితులే యింకను యుండినచో క్యాంపుల సంఖ్య యీ వేసాళునకే ముప్పదు దాటిపోవును. ఒక్కొక్క క్యాంపులో 6 వేలకు మించి పనివారు చేరినప్పుడు జిల్లా కలక్టరుగారు నూతన క్యాంపులను తెరతురు. అనంతపురం జిల్లా కలక్టరుగారు స్వయముగ క్యాంపులను తిరుగుచు సందర్శించి అవసరములకు పనులను సత్వరముగ నిర్వర్తింపచేయుచున్నందుల కెంతయు ప్రశంసనీయులు.

కర్నూలుజిల్లా అంతటిలోను ఒక పత్తికొండతాలూకాలో నే 7 క్షామనివారణ కేంద్రములు ఉన్నవి. ఇక్కడ40 వేలకు మించి క్షామ పీడితులకు పనివాండ్రు కలరు. పరిసర ప్రాంతములవారు కూడ యిక్కడ చేరుచుండుటచే క్యాంపులలో క్రొత్తవారి సంఖ్య చేర్చుకొనుట లేదని అసంతృప్తిగా యున్నది. ఈ జిల్లాలోని ఆలుకు, కోయిలకుంట్ల, ద్రోణాచలం, మార్కాపురము తాలూకా ప్రాంతములలోని క్షామపీడితులు అనంతపురము, బళ్లారి క్యాంపులలోనికి పోయి పనిచేసి చేసి ఆకలి మంట తీర్చుకొనుచున్నారు. కర్నూలుజిల్లాలో ఏలేశ్వరం అనంతపురముజిల్లా కలెక్టరు వారివలె నూతన కేంద్రముల స్థాపించి ప్రజలకు ఆరాటము బాపుటకు తగినంత కృషిసలుపుట లేదు. సహేతుకమగు కొన్ని కారణములు మాత్రము కనపడుచున్నవి.

కోవెలకుంట్ల తాలూకాలో జిల్లాబోర్డువారు యేర్పాటుచేసిన పనులకు జనులకు పోవడంలేదు. ఇందుకు కారణము నిర్ణీతపు రేట్లరు క్షామపీడితులకు ప్రజలు కష్టపడి పని చేయలేకున్నారు. జొన్న పబుతాలూకాలో పి. డబ్ల్యు. డి. వారిచే యేర్పాటుజేయబడిన పాలేరు ప్రాజెక్టుకు కాలవల త్రవ్వుటకు ప్రజలు పోవుటలేదు. ఇక్కడ కూడ నిర్ణీతపు రేట్లకు పనివాండ్రు పనిచేయుటకు కిట్టక పోవుటచే యీ ప్రాంతపుజనులు యీ పనులకు పోవుటలేదు. ఇందుచే యీ ప్రాంతము జనము క్షామపీడితులు కారని యెంచుట న్యాయముకాదు పదివేలజనులు యీ కోయిలకుంట తాలూకా ప్రజలు, ద్రోణాచలం తాలూకా ప్రజలు ప్రక్కనయున్న అనంతపురం జిల్లాలోని క్షామనివారణ కేంద్రములకుపోయి పనిచేయుచున్నట్లు బుజువగుచున్నది.

ఖద్దరుపరిశ్రమ క్షీణదశ

మరియు కోయిలకుంట, జొన్నపాంతములలో విస్తారము ఖద్దరు పరిశ్రమ అభివృద్ధిలో యున్నది. వేలకొలది రాట్నములు పని చేయుచున్నవి. ఈగృహపరిశ్రమాభివృద్ధివలన వేలకొలది స్త్రీ పురుషులకు పని సమృద్ధిగా కలిగియుండి, యిటనుండియే నులభముగా ఆదాయము సంపాదించుకొనగలిగియుండుటచే క్షామనివారణ కేంద్రములకు యీ ప్రాంతపుజనులు పోకుండుట వాస్తవమేను. అయితే యిప్పుడా పరిస్థితులు మారిపోయినవి. ప్రభుత్వమువారు చౌకధరలకు బట్టనూత్పత్తి చేయించి సరఫరా చేయుటకు నువలు పెట్టినతోడనే ఖద్దరు బట్టల ధరలు హెచ్చుగ నుండుటచే, ఇవి విడుదలకాక నిలిచిపోయినవి. మరిన్ని రైళ్ళలో బట్టలు పోవుటకు సౌకర్యములు తగినంత లేకపోవుటచే రవాణా ఆగిపోయినది. పరుకు విడువకాని హేతువుచే ఖద్దరు ఉత్పత్తి నిలిచిపోయినది. మూలా ఖాదీ ప్రతిష్ఠాపనలు పనిచేయుచున్న 14 వేల మంది వడుకరాళ్లు పనిలేక అల్లాడుచున్నారు. అఖిల భారత చరకా సంఘమువారిచే నెలకొలుపబడిన ఎమిగనూరు, గూనూరు సెంటర్లలో ఖాదీపని బట్టలు విడుదలలేక 4 వేల మంది కూలు వడుకువారలకు పనిలేకుండపోయినది. ఇక చిన్నవర్తకుల గతియేమి. ఎక్కడి పనిగాండ్రు అక్కడనే పనిలేక అంతా నిలిచిపోతే పిల్లకు జీవనాధారము ప్రభుత్వమువారు క్షామనివారణ కేంద్రములు తప్ప వేరుగత్యంతరము లేకపోవుటచే గ్రామాదులలోని బీదవారు వేలకొలది యీ కేంద్రముల చేరుచున్నారు.

సామాన్య కుటుంబీకులుకూడ కేంద్రాలలో చేరుచున్నారు.

కడుపుకూటికి లేక ఆహారపదార్థములు గానుటకు ఆర్థికోపపత్తిలేని దరిద్రులేగాక మధ్యతరగతి సాధారణ కుటుంబములవారుకూడ యీ క్షామనివారణ కేంద్రములను చేరుచున్నారు. ఇందుకు ప్రధాన హేతువు గ్రామాదులలో యెక్కడను ధాన్యాదులు దొరకుటలేదు. గవర్నమెంటువారి క్షామనివారణ కేంద్రములలో కూలికి డబ్బుయిచ్చుటచేతను ధాన్యాదులను తగురీతిని సరఫరా చేయుచున్నారు. ఇందుచే పరువు మర్యాదలకు వాకులాడక సాధారణ మధ్యతరగతి కుటుంబములవారుకూడా స్త్రీపురుషులు విసితగ లేకుండగ యీ క్యాంపులకు పోయి పనిచేయుదుమని చెప్పుమ పెట్టి కూటికి గింజలు సంపాదించుకొని కుటుంబములను స్వేచ్ఛగా పోషించుకో కలుగుచున్నారు. కూటికి 95 మంది గ్రామాదులలో ప్రజలు యీ క్యాంపులలో చేరి భుక్తి సంపాదించుకొనుచున్నారు. ఈనుండలములలోని ప్రజలకొకుండగ ప్రక్కనయున్న హైదరాబాదు నిజాం రాష్ట్రములోని ప్రజలు బంగినిపల్లి యస్టేటులోని జనులు, అక్కడ యిట్టి సౌకర్యములు ప్రభుత్వమువారు చేయకుండుటచే రహస్యముగా క్యాంపులలోచేరి స్థానికప్రజలమే యనిపిప్పుకొని భుక్తిని సంపాదించుకొనుచున్నారు.

మొత్తం 4 లక్షల మంది

ఈరీతిగ క్షుధార్తులచే ప్రభుత్వ క్షామనివారణ కేంద్రములు నిండిపోయి అనుదినము సంఖ్య పెరిగిపోవుచున్నది. ఇప్పటికి యీ మూడు మండలములలోను 65 ప్రభుత్వము వారి క్షామ నివారణ కేంద్రము లున్నవి. 3 లక్షల జనమునకుపైగా యీ క్యాంపులలో కూలీలు నిత్యము భక్ష్యములు పుచ్చుకొనుచున్నారు. ఇంకొక లక్షమంది పదిహేనుండు సంవత్సరములకు లోపుగల బాలబాలికలకు ప్రభుత్వమువారు అనుదినము రెండు పూటలు తిండిపెట్టుచున్నారు. ఒక్కొక్క కేంద్రములో వెయ్యిమొదలు పదహేనువందలమంది బిడ్డలకు మధ్యాహ్నము 11 గంటలకు సాయంత్రం 5 గంటలకు భోజనము పరిశుభ్రముగా ఆరోగ్యపద్ధతులపై యేర్పాటుచేయుచున్నారు. పరిబియ్యము దొరకకపోవుటచేతను, సాధారణముగా యీక్కడి ప్రజలు జొన్న, రాగి, చోడితినుటకు అలవాటుపడినవారగుటచే క్యాంపులలో ప్రత్యేక వంటశాలలు యేర్పాటుచేసి వయస్సునుబట్టి ముద్దలుకొట్టి పులుసు వేసి భోజనము పెట్టుచున్నారు. ఇట్టి భోజనము యేర్పాట్లే యీ కేంద్రములలో జరిగియుండనిచో వేలకొలది పసిపిల్లలు మృత్యువాత పడియుండెడివారు. వృద్ధులకు కూడ యీ రీతిగానే జొన్నకూడు, ఉల్లిపాయలు వేసి పప్పు పులుసు రెండువేళల పసిపిల్లలకు స్వచ్ఛార్థులకు పెట్టి పోషించి క్షామదేవతకు బలికాకుండగ కాపాడుచున్నారు.

అధికారుల ప్రశంస

"ప్రభుత్వమువారు ఇట్టి ఏర్పాట్లను తరుణములోనే చేయకపోతే వంగరాష్ట్రములో వలె యెందరో యనుదినమున కరిగియుండురు. ప్రజాసానుభూతిపొందుటకు గవర్నరు అజ్ఞేయజర్ల ప్రభుత్వమువారు క్షామపరిస్థితులలో వారు యీజిల్లాలలో కావించిన క్షామ నివారణ యేర్పాట్లు ప్రశంసనీయముగనున్నవి. ప్రభుత్వంవారు సెలకు పౌతిక లక్షల రూపాయిలు వెచ్చించి యీ కూలీలను పిల్లలను వృద్ధులను పోషించుచున్నారు. గత 8 మాసములనుంచి ప్రభుత్వమువారికి 2 కోట్ల రూపాయిలు క్షామ నివారణార్థం వ్యయమైయుండును.

ఇంకను కేంద్రాలసంఖ్య పెంచవలసియుండును

ఈ క్షామము యింతటితో వదిలేలాగు లేదు. వర్షములు యింతవరకూలేక మొంగారుపంట మధ్యలో పుట్టి పుబ్బలో మాడిపోయినది. ఇకముందు పంటకై రైతులు ఆకాశమువైపు చూచుచున్నారు. సెప్టెంబరి అక్టోబరునెలలో యేమైన వర్షము అనుకూలముగా పడితేనే జనవరినాటికి పంటలు పండుచున్నవి. ప్రజల ఆదృష్టమెట్లున్నదో దైవమునకే యెరుక. అంతవరకు అనగా ఫిబ్రవరినెలవరకైనా ప్రభుత్వమువారు యీ క్షామపీడితులను దరిద్రనారాయణులను పోషించుట ధర్మము. ముందు నాలుగు మాసములకు యింకొక కోటి రూపాయిలు క్షామనివారణార్థము వ్యయపరచుటకు సిద్ధపడవలెను. మరివరకునూ యీ క్షుధార్తులు సమర్థతతో బ్రతుకుగాని పోగొట్టుటకు సమర్థులు కారు. ముందునెలలో క్యాంపులలో సంఖ్య యింకను పెరిగే పరిస్థితులు కనబడుచున్నవి. కర్నూలుజిల్లాలో కూడా క్యాంపులు వృద్ధిచేయుటకు ప్రభుత్వమువారు పూనుకొన్నచోనూరు క్యాంపులు వెంటనే నారం పదిదినములలోనే పెరిగిపోగలవు. 5 లక్షల జనమునకు యీ మూడుజిల్లాలలోనే వృద్ధి కుయ్యేదరు. క్షామపరిస్థితులు దినదినమువృద్ధి పొందుచూడనలే కనబడుచున్నవిగాని అల్పధా కనుబడుటలేదు. వానచినుకైనను పడక కర్షకులములోకూడ, వేసవినిమించిన తుండలు తీక్ష్ణముగా కాయుచుండుటచేతను స్థానికముగా పంటలుపండి ప్రజలు స్వయంపోషకములకలవారనుసూచనలేమియు కనబడుటలేదు. ఇతరప్రాంతములనుంచి మైనను విస్తారము ధాన్యాదులువచ్చే గత్యంతరము కనబడుటలేదు. ఎక్కడకు వెళినను ఎక్కడ చేగోల, ధాన్యంరవానా చెయ్యాలనేమాట తప్ప వేరు ప్రశ్నలేదు. అనంతపురం జిల్లాకలక్టరుగారితోను, క్షామనివారణ కమిషనరు మాష్టరుమన్ గారితోను అనంతపురం జిల్లా తాడిపత్రి తాలూకాలోని పమిడిగ్రామము పెద్ద గ్రామములోని ధాన్యపుకొనుగులను శ్రీ బెజవాడ రామచంద్రారెడ్డిగారు మేము పోయిచూచినాము. 4 బస్తాలలో 16 బియ్యపు బస్తాలు మాత్రమున్నవి. యివి తాడిపత్రిగూడెమునుంచి తరుగుతిచేయబడిన నూకగ ముడిబియ్యము, గడకినన్నాలు, ఎర్రగా బహు నూతకగా కనుపడుచున్నవి. ప్రజలు వీటినిచూచి నేవగించుకొనుచున్నారు. ఇంతకంటె వేరుగత్యంతరం లేదు. పొలములోదూరి అన్నీ పరిశీలించినా జొన్న, సజ్జ, రాగి మొదలగు ధాన్యాదులొక్కడనను కనపడలేదు. రూపాయికి 8½ సేర్లు అమ్ముచున్నారు. దొంగమార్కెట్టులో జొన్న రూపాయికి 2½ సేర్లు దొరకునని చెప్పుచున్నారేగాని ఎక్కడను కనపడుటలేదు. ఇట్టిపరిస్థితులలో ముందు 4 మాసములు యీ ప్రాంతపుప్రజలు యెట్లు క్షామదేవత బారినుంచి తప్పించుకుంటారో గ్రాహ్యమగుటలేదు. క్యాంపులకోయుండే వారికి ప్రభుత్వమువారు యేదోవిధముగా దారిచూపించుచున్నా యితర ప్రజలబాధ భయావహమగుచున్నది. ఆంధ్రమహాసభవారు యింతవరకు వసూలుచేసిన డబ్బు యిక్కడి ప్రజలకు కడుపునిండా ఒక పూటకుకూడా సరిపోదు.

కీ॥ శే॥ నగరూరు నారాయణరావుగారు

బళ్లారి, ఆగస్టు 29:—

నిన్న సాయంత్రము జరిగిన ప్రత్యేక సమావేశములో, బళ్లారి పురపాలక సంఘము వారు, కీ॥ శే॥ నగరూరు నారాయణరావుగారి ఆకాల నిర్యాణమునకు విషాదము ప్రకటించుచూ, శ్రీ వారిపుర సౌభాగ్యమును అనేక సంవత్సరములు ఛేర్మేన్‌గానుండి పెంపొందించిన స్థేమ నుగ్గడించి, వారి స్మారక చిహ్నముగా, ఎలెక్ట్రిక్ పవర్ హౌస్‌నకు, "శ్రీ నారాయణరావు పవర్ హౌస్" అని నూతన నామకరణ మొనర్చుటకు, ఏకగ్రీవముగా, తీర్మానించిరి.

శ్రీ ముంధ్లూరి గంగస్వచౌదరిగారు అగ్రాసనము వహించిరి.

ప్రచురణశాఖ

సలహాసంఘం

నియమింపబడిన సభ్యులపేర్లు

న్యూఢిల్లీ, ఆగస్టు 28:—

ఇండియా ప్రభుత్వం ప్రచురణ శాఖ, బ్రాడ్‌కాస్టింగుశాఖల పరిపాలనవిషయమున ఇండియా ప్రభుత్వసభ్యులకు సలహా నొసగ ఒక సంఘం స్థాపింపబడినట్లు నేటినాడు ఒక ప్రకటన వెలువడినది. ఇండియా ప్రభుత్వం ప్రచురణశాఖసభ్యులు ఆసంఘమునకు అధ్యక్షులుగ నుందురు. యుద్ధమునూర్చి ప్రజాభిప్రాయములను విశదపరచుట, ప్రచురణశాఖవారి కార్యవిధానము గూర్చి తగు సలహాలనిచ్చుట ఈ సంఘమువారి పనియై యుండును.

ఈసంఘమున సభ్యులుగ నుండ ఈదిగువ పేర్కొనినవారు అంగీకరించిరి:—నవాబు జాఫాపర్విజ్ అలిఖాను, రాయబహదరు శ్రీ నారాయణ మెహతా, (స్టేటుకౌన్సిలుసభ్యులు) దివాను బాలుచందుసవలరాయి యం. గయసుద్దీను, జమ్నాదాసు మెహతా, సి. పి. లాసను, కమలుద్దీను అహమదు (భారత అసెంబ్లీసభ్యులు,) చటారి నవాబు, సర్ వి. టి. కృష్ణమాచారి, కె. యం. పణికరు, మీరు ముష్టలు అహమదు, అబ్దులు రహిమాను సిద్ధికి, అలి ఈరూరు, డా. వి. కృష్ణస్వామి, పరికూడిరాజ, బన్యారు పదంజిరు సింగ, డా. సచ్చిదానంద సిన్హా, సయ్యదు అబ్దుల్లా బ్రెల్వి (బొంబాయి క్రానికలు) అక్బరు అలిఖాను (జమీందారు పత్రిక లాహోరు) అమృతలాలు శేఠ్ (జన్మభూమి బొంబాయి) అనిస్ అహమదు అబ్బాసి (హాకియతు పత్రిక లక్నో) యస్. డబ్ల్యు బట్టను, (సివిలు మిలిటరి గజెటు లాహోరు) దేవదాసు గాంధి (హిందు స్థాను స్టైమ్సు) సర్ ఫ్రాన్సిసు లూయి (స్టైమ్సు ఆఫ్ ఇండియా) బి. పి. మిశ్ర (భారత్ పత్రిక అలహాబాదు) పోతను జోసపు (డాన్ పత్రిక ఢిల్లి) సి. ఆర్. శ్రీనివాసన్ (స్వదేశమిత్రన్ మద్రాసు) కె. శ్రీనివాసను (హిందు మద్రాసు) ఎ. యం. స్టీవెన్సు (స్టేట్సుమెను కలకత్తా) తుషార కాంతిఘోష్ (అమృతబజారు పత్రిక కలకత్తా)

రాష్ట్రరైతుసంఘం కరువునిధి

బెజవాడ, ఆగస్టు 28:—

ఆంధ్రరాష్ట్ర రైతుసంఘంవారు స్థాపించిన రాయలసీమ కరువునిధికి యిప్పటికి రూ. 8089-13-2 వసూలైనదనియు ఖర్చులు పోను రు. 2249-3-8 నిలవ యున్నదనియు కార్యదర్శి తెలుపుచున్నారు.

డెన్మార్కు రాజదంపతుల నిర్బంధము

(1 వ పేజి తరువాయి)

స్వీడెనుప్రజలు జాగ్రత్తగా ఉండాలి

లండను, ఆగస్టు 30:—

స్వీడెనుప్రధానమంత్రియగు ఆల్బిన్ హన్సనుగారు స్టాక్‌హాల్మరులో ఉపన్యసిస్తూ ఇట్లు చెప్పిరని జర్మను ఏజెన్సీ వ్రకటించెను.

డెన్మార్కుప్రజలు కష్టాలపాలగుచున్నారనే విషయం స్వీడెనుప్రజలకు చాల కష్టంగా ఉంది. స్వీడెనుప్రజల కిదియొక హెచ్చరికవంటిది. స్వీడెను ప్రజలున్ను ఇతరసోదరదేశాలవారున్నూ తమ జాగ్రత్తతో తాము ఉండాలి.

డెన్మార్కురాజును అరెస్టు చేయుట పెద్దతప్పు

పూర్వము డెన్మార్కుప్రభుత్వ మంత్రిగా నుండినట్టియు, ఇప్పుడు లండనులో స్వతంత్ర డెన్మార్కుప్రభుత్వ నాయకుడుగా నున్నట్టియు మోలరు గారిట్లు చెప్పిరి. డెన్మార్కురాజును అరెస్టుచేయడం తప్ప డెన్మార్కురాజు స్వేచ్ఛగా ఉన్నంతకాలమున్నూ డెన్మార్కులోని సోల్జరులున్నూ నావికులున్నూ రాజభక్తి ప్రమాణబద్ధులై దేశంలోనే ఉంటారు. కాని, తమరాజు బంధితుడైనప్పుడు డెన్మార్కులో ఉండుటకు అంగీకరింపరు. డెన్మార్కు విడిచి స్వీడెనుకు పారిపోతారు. ఇదివరలో 5 వేల మంది డెన్మార్కు నావికులు మిత్రమండలి రాజ్యాలకు చేరియుండిరి. వారితోబాటు మిగిలిన డేనిషు నావికులుకూడా యిప్పుడు చేయరు. డెన్మార్కునావలను శత్రువులకు వినియోగంకాకుండా వారే ధ్వంసంచేస్తారు. జర్మనులయెడల డెన్మార్కులోని ప్రజల కందరకును ద్వేషం ప్రజ్వలిస్తుంది.

డెన్మార్కురాజున్ను, ప్రధానమంత్రిస్కాల్ పెనియనున్ను జర్మనులు కోరిననిషయములకు అంగీకరించలేదు. దేనిషురాజుగారి యొక్క సహోద్యోగి యగు కౌన్సెను హెంకిరుగా రిట్లు చెప్పిరి:—

డెన్మార్కు నౌకాదళాధిపతియగు వైసు అడ్మిరలు బెడెలుగారు డెన్మార్కురాజుకు స్నేహితుడు. యీవరరాజుకు ఉపాధ్యాయుడు. అతనికి రాజకుటుంబముతో మిత్రవర్గమే. అతడు అందువల్లనే తన నౌకాదళంలోని నావలను ధ్వంసంచేయవలసినదని ఉత్తరువుచేశాడు. లేదా పారిపోవలెనని ఉత్తరువుచేశాడు. వడెలు వయస్సు 46 సం. ఇతనిభార్య జన్మస్థానము ఫరోదీవులు. డెన్మార్కురాజుపై జర్మనులు దండెత్తినపుడు ఫరోదీవులను బ్రిటిషువారు తమరక్షణలోనికి తీసికొనిరి.

ఆంధ్రదేశ వార్తలు

(మా విలేఖరులవద్దనుండి)

మదనపల్లి

ఆగస్టు 29:—మదనపల్లి వ్యాపారస్థుల సంఘమందు కిటి ఈ క్రింద తెలిపిన కార్యవర్గం లో నెలకొల్పబడినది. అధ్యక్షుడు:-మూకం. నరసింహులు శ్రేష్ఠిగారు; ఉపాధ్యక్షుడు:-యం. అన్నయ్య నాయుడుగారు, కార్యదర్శి:-కె. బుచ్చప్పశెట్టిగారు.

తాడేపల్లిగూడెం

ఆగస్టు 27:—ఇచ్చట స్థానిక హెల్తు ఇన్‌స్పెక్టరుగా పనిచేయుచున్న శ్రీయుత పి. రామలింగేశ్వరరావుగారు ఆహారపదార్థముల యిన్‌స్పెక్టరుగా బదిలీకాబడినందున వారిస్థానే అనంతపురంజిల్లానుంచి శ్రీయుత చాగంటి రామచంద్రరావుగారు వచ్చి పని చేయుచున్నారు.

విజయనగరం

ఆగస్టు 26:— భారత బాలమిత్రసమాజమువారు మొన్నటిదినమున 2 వేల అనాథులకు అన్నసంతర్పణచేసిరి.

మొన్నటిసాయంకాలం 5 గంటలకు సరస్వతీ పబ్లిక్ లైబ్రరీలో హోమియోపతీ ఉచిత వైద్యశాలను శ్రీ పి. యల్. యన్. రాజు ఎమ్. యల్. ఏ. గారు తెరచిరి.

నంద్యాల

ఆగస్టు 26:—దాదాపు 50 మైళ్ల దూరమున 12 గంటలలో నడవటకు పందెము చేసుకొని, 10½ గంటలలోనే యిచటికి సమీపమున్నగల బొల్లవరం గ్రామవాసి శ్రీ మునెయ్య అనువారు పూర్తిగావించిరి. శ్రీ మునెయ్యగారిని గ్రామస్థులు సాయంకాలం సన్మానించిరి.

పుష్పగిరి

ఆగస్టు 26:—"ఈ గ్రామమున శ్రీ॥ శ్రీ॥ పూసపాటి వెంకమ్మగారిచే ధర్మమొసంగబడిన ధనముతో శ్రీ మల్లారెడ్డి బుల్లి వెంకయ్యగా రుచితముగ నిచ్చిన స్థలమునందు ప్రారంభింపబడిన శ్రీరామాలయము గ్రామస్థుల విందాళములతో పూర్తిగావింపబడినది. నిన్నటిదినమున శ్రీరాములవారిని ప్రతిష్ఠించిరి. సుమారు 1500 మంది జనమునకు సంతర్పణము జరుపబడినది.

నిడదవోలు

ఆగస్టు 28:-నిడదవోలు పురపాలక పంటబుణక్రయ సంఘ మహాజనసభ నిన్న శ్రీ తాడిమేటి కుటుంబశాస్త్రిగారి అధ్యక్షతను జరిగెను. నూతనసంవత్సరమునకు ఈ క్రిందివారు డైరెక్టరులుగా ఎన్నుకొనబడిరి.

(1) శ్రీ తాడిమేటి కుటుంబశాస్త్రిగారు, (2) శ్రీ తిల్లాప్రగడ నరసింహశర్మగారు, (3) శ్రీ చెల్లూరి వీరభసవయ్యగారు, (4) చిట్టూరి సోమరాజుగారు, (5) డగ్గిరాలరామమూర్తిగారు, (6) దుర్భ విశ్వనాథశాస్త్రిగారు.

మామర్రు

ఆగస్టు 27:—నిన్న మామర్రు జాతీయ విద్యార్థి ప్రాథమిక సభ్యులు సమావేశమై తాత్కాలికముగా ఈక్రింది కార్యనిర్వాహకవర్గమును ఎన్నుకొనిరి.

అధ్యక్షుడు - నిరిపురపు శేషయ్యగారు, కార్యదర్శి-గడియారపు సుబ్రమణ్యంగారు, సభ్యులు:—1. లక్కావజ్జల సుబ్రమణ్యం, 2. వేమూరి సుబ్బారావు, 3. పుట్టగుంట వెంకటపూర్ణచంద్రరావు, 4. ముత్తేవి రాధాకృష్ణప్రసాద, 5. సూరపునేని వెంకటకృష్ణారావు, 6. మోరా గోపాలరెడ్డిగార్లు.

బెజవాడ

ఆగస్టు 27:— బెజవాడ మునిసిపల్ కమీషనరు యం. జి. పుణ్యకోటిమొదల్యారుగారు ట్రాన్సుఫరు అయిన సందర్భములో బెజవాడ మునిసిపల్ హైస్కూలు నందు వారికి అల్పాహారవిందు గావింపబడెను. ఆసభకు శ్రీమాన్ సి. రాజగోపాలాచారిగారు అధ్యక్షత వహించిరి. ఆసభలో పలువురు కమిషనరుగారిని ప్రశంసించుచు మాట్లాడిరి.

బెజవాడ మునిసిపల్ కౌన్సిలరుగా నామినేటు చేయబడినందులకుగాను బెజవాడ రజకసంఘంవారు పి. రామకోటయ్యగారికి అల్పాహారవిందు చేసిరి. ఆసభకు వెదసింగ వెంకటనారాయణగారు అధ్యక్షతవహించిరి.

కాకినాడ

కాకినాడ, ఆగస్టు 29:—

కాకినాడ ధర్మల్ స్టేషనులో ఎలెక్ట్రికు కరెంటు ఖరీదు ఎక్కువయినందున మామూలు రేట్ల ప్రకారము మ్యునిసిపాలిటికి కరెంటు సప్లయిచేసిన గవర్నమెంటువారికి నష్టము సంభవించునను ఉద్దేశముతో పవరు ఆగ్రిమెంటులో క్రొత్తగా ఫ్యాక్టరీ క్లాజు చేర్చి మామూలు రేట్లకు అదనముగా కొంతకాలము హెచ్చించుటకు అంగీకరించవలసినదని చీఫ్ ఎలెక్ట్రికు ఇంజనీయరు వారు 10-8-43 వ తేదీని వ్రాసిన ఉత్తరములో తెలిపిన సూచన అంగీకరించ వీలులేదని నిన్న సాయంకాలము శ్రీ పైండా వెంకటనారాయణగారి యధ్యక్షత క్రింద జరిగిన కాకినాడ పురపాలక సంఘ సమావేశములో నిర్ణయించబడెను.

జ్యోతిషా

ప్రొఫెసర్ యం. వి. మూర్తిరాజుగారు

నవెంబరునెలలో రాయలసీమ పర్యటనము సల్పుదురు. కడపజిల్లాలో ప్రారంభం. ప్రోగ్రాం త్వరలో వెలువడును.

వెంకటేశ్వరఆయుర్వేదనిలయం

చింతలూరు ఆలమూరు పోస్టు యా...

శాస్త్రీయమైన ఆయుర్వేదఔషధములు లభించును

ఆంధ్రదేశమందు గల ముఖ్యపట్టణములలో 30 బ్రాంచి ఆఫీసులుగలవు. కేట్లాగు ఉచితము.

పునర్యౌవనం పొందేదెట్లా?

రెజువైన్ చికిత్సవలన యౌవ్వనం తిరిగి పొందవచ్చును. దానిని సేవించు నన్నాళ్లు నిగ్రహం కల్గియుండవలెను లేకపోతే దానిని సేవించి ప్రయోజనం లేదు. మొదటిరోజునే గొప్పతనం కనిపిస్తుంది. రెండు ఔషధాలున్నవి. ఒకటి లోపలికి పుచ్చుకునేది. రెండవది పైపూతకు. దానిని సేవించు పూర్తి కాలానికి రెజువైన్ అని చెప్పబడును. ఈ రెండుమందుల గుణము మొదటి మోతాదుకే కనిపించును. ఆరోగ్యవంతుడు దీనిని సేవించినచో యౌవ్వన సౌఖ్యాన్ని పూర్తిగా అనుభవించగలడు. 4(2-79)



పూర్తిమోతాదు రు. 5/- పోస్టేజి 0-11-0 ప్రత్యేకం. నిగ్రహశక్తిగలవారికి మాత్రమే ఔషధముపంపబడును.

అడ్రసు:-AKSIRI DAWA KHANA, Kalan Mahal (A.P.M.) P. B. 41, DELHI.

స్టాకిస్టులు: అప్పాఅండ్ కో, వైనాబజారు, మద్రాసు.

చెవుడు

"చెవుడు పోగొట్టునది" చెవుడుగాని, చెవికిసంబంధించిన మరి యేజబ్బయినగాని పోగొట్టి ఒక గొప్ప అద్భుతమైన క్రొత్తమందు. ఎంతకాలమునుండి ఉన్న చెవుడైనను, నిస్సహాయముగాపోవును. చెవిటివారు స్వచ్ఛముగావింటారు. చెవుడు కొంచెమైనను, ఎక్కువగనున్నను, పూర్తిచెవుడైనను, తీరని చెవుడైనను, జ్వరమువలనగాని, నరములబలహీనతవలనగాని, గొంతునొప్పివలనగాని, ముక్కుమరియే ఇతర అవయవములవల్లగాని కలిగిన చెవుడైనను అనుమానములేకుండ మానును. చీము కారుటకూడ ఆగును. మరియు వినికిడిశక్తి శాశ్వతముగ నుండును. ఈఔషధముచే చేనకు వేలు చెవిటివారు బాగుగా వినగల్గుచున్నారు. ధర రు. 10 పోస్టేజి వేరు.

ఏజంట్లు:—అప్పా అండు కంపెనీ, 286, వైనాబజారురోడ్డు, మద్రాసు.

జనాబు తక్కిసాహెబు మరణమునకు సానుభూతి

బందరు, ఆగస్టు 27:—

ది 24-8-43 వ తేదీ ఉదయమున స్వర్గస్థులైన బందరు మునిసిపల్ చైర్మన్ జనాబ్ యం. యం. తక్కిసాహెబుగారి మరణమునకు చింతిల్లుచూ, వారి కుటుంబమునకు సానుభూతి తెల్పుటకును, వారి గౌరవార్థము 26 వ తేదీన మునిసిపల్ ఆఫీసు, మునిసిపాలిటికి చెందిన అన్నిసంస్థలను మూసివేయుటకును మొన్నటిసాయంకాలము వైసు చైర్మనుగాలైన శ్రీ వి. యం. భీమరాజు పంతులుగారి అధ్యక్షతను జరిగిన స్థానిక మునిసిపల్ కౌన్సిలు స్పెషల్ సభలో తీర్మానించబడెను. కీర్తిశేషులైన వ